News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS
చంద్ర కాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 03 | సంచిక :140 | ఖమ్మం | శనివారం, జూలై 5, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad



# సెక్యులర్‌అంటే మోడీకి భయం...

వివరాలు 2లో..

## రాజ్యాంగం జోలికొస్తే ఊరుకునేదే లేదు

- పీవోకేను వెనక్కి తీసుకునే అవకాశం వదులుకున్నారు
- గడిచిన 11 ఏళ్లలో ఆర్థిక స్థితిని, చట్టాలను మోదీ నాశనం చేశారు
- 'సామాజిక న్యాయ సమరభేరి'లో మల్లికార్జున ఖర్గే ఘాటు విమర్శలు
- రాజ్యాంగం నుంచి సెక్యులర్, సోషలిస్టు పదాలు
- తొలగించి చూడండని భాజపా, ఆర్ఎస్ఎస్‌లకు సవాల్
- కార్యకర్తల వల్లే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైందని వెల్లడి

మోదీ విదేశీ విధానం సరిగా లేదు. దీంతో దేశానికి అన్నివైపులా శత్రువులు తయారయ్యారు. నేపాల్ కూడా భారత్‌కు దూరమవుతోంది. శత్రువులందరూ దేశాన్ని చుట్టుముడుతుంటే ప్రధాని విదేశాల్లో తిరుగుతున్నారు. ఖర్గే

వివరాలు 2లో..

## ఆసుపత్రి నుంచే కేసీఆర్ రాజకీయ సమీక్ష..
## ప్రజా సమస్యలపై నేతలతో చర్చ

- వైద్య పరీక్షల కోసం యశోద ఆసుపత్రిలో చేరిన కేసీఆర్
- పరామర్శకు వచ్చిన నేతలతో ప్రజా సమస్యలపై చర్చ
- రాష్ట్రంలో రైతుల ఇబ్బందులు, సాగునీటిపై ప్రధానంగా ఆరా
- యూరియా కొరత, బనకచర్ల అంశంపై నేతల నుంచి ఫీడ్‌బ్యాక్
- సమావేశంలో కేటీఆర్, హరీశ్‌రావు సహా పలువురు ముఖ్య నేతలు

వివరాలు 2లో..



## కుత్తుకలు కోస్తామంటే బెదిరిపోం

- ప్రజల్ని భయపెట్టడం వల్లే వైకాపాకు 11 సీట్లు
- 2029 ఎన్నికల్లో మళ్లీ ఎలా గెలుస్తారో మేమూ చూస్తాం..
- మార్కాపురం సభలో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్
- రూ.1,290 కోట్లతో జలజీవన్ పనులకు శంకుస్థాపన



రౌడీయిజం చేస్తాం.. గూండాగిరీ చేస్తామంటూ వైకాపా నాయకులు బెదిరింపులకు దిగుతున్నారని, వారి తాటాకు చప్పుళ్లకు భయపడేది లేదని ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ స్పష్టంచేశారు. అధికారంలో ఉన్నప్పుడు అందరినీ ఇలా భయభ్రాంతులకు గురి చేయడం వల్లే గత ఎన్నికల్లో ఆ పార్టీ 11 సీట్లకు పరిమితమైందని ఎద్దేవా చేశారు. కుత్తుకలు కోస్తాం.. మళ్లీ అధికారంలోకి వస్తాం.. అనే భావనలో ఉన్నారని, వారెలా అధికారంలోకి వస్తారో తామూ చూస్తామని పవన్ సవాల్ చేశారు. ఇలాంటి డైలాగ్‌లు సినిమాలో చెప్పడానికే ఇబ్బందిగా ఉంటుందని, వాళ్లు కోసేస్తామంటే తామేమీ సిద్ధంగా లేమని అన్నారు.ప్రకాశం జిల్లా మార్కాపురంలో రూ. 1,290 కోట్ల విలువైన జలజీవన్ మిషన్ పనులకు శుక్రవారం ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ శంకుస్థాపన చేశారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ ప్రకాశం జిల్లా దేశంలోనే తీవ్ర కరవుతో ఉన్న ప్రాంతమని, తాము కనిగిరిలో ఉన్నప్పుడు ఇక్కడ ఫ్లోరైడ్ నీటితో కాళ్లు, నడుం వంగిపోతాయని చెప్పడంతో ఆరు నెలల్లో వేరే ప్రాంతానికి వెళ్లిపోవాల్సి వచ్చిందన్నారు. నాలుగు దశాబ్దాల కిందటే ఈ సమస్యను గుర్తించిన తాను మొదటి

వివరాలు 2లో..

## శ్రీశైలం తెదేపాలో భగ్గుమన్న వర్గ విభేదాలు

- మాజీ మంత్రి ఏరాసుపై ఎమ్మెల్యే రాజశేఖరరెడ్డి వర్గీయుల దాడి
- ఎంపీ బైరెడ్డి శబరి పర్యటనలో ఉద్రిక్తత
- డీఎస్పీ వాహనంలో ఏరాసు ప్రతాపరెడ్డి



నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గ తెదేపాలో వర్గ విభేదాలు భగ్గుమన్నాయి. ఆత్మకూరులో మాజీ మంత్రి ఏరాసు ప్రతాపరెడ్డిపై శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి అనుచరులు శుక్రవారం దాడి చేయడంతోపాటు రాళ్లతో ఆయన ఇంటి అద్దాలు పగలగొట్టారు. దివ్యాంగుల సహాయ పరికరాల పంపిణీకి దరఖాస్తులు స్వీకరించేందుకు ఎంపీ బైరెడ్డి శబరి

వివరాలు 2లో..

## అక్రమ నిర్మాణాల కూల్చివేతకు ఓ పద్ధతి ఉంది



- ఇష్టానుసారం ఎఫ్‌టీఎల్‌ను నిర్ధారించడానికి లేదు
- హైడ్రా తీరుపై హైకోర్టు అసంతృప్తి

ఎఫ్‌టీఎల్‌లో అక్రమనిర్మాణాలనూ కూల్చివేయడానికి ఓ పద్ధతి ఉందని, చెరువుల హద్దులు, ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్‌లు నిర్ధారించకుండా హైడ్రా ఏకపక్షంగా కూల్చివేత చర్యలు చేపట్టడాన్ని హైకోర్టు తప్పుబట్టింది. నీళ్లు వస్తున్నాయని కూల్చివేస్తూ పోతే హైదరాబాద్‌లో చాలావరకు నిర్మాణాలు నేలమట్టం అవుతాయంది. ఎఫ్‌టీఎల్‌ను కూడా ఇష్టానుసారం నిర్ధారించడానికి వీల్లేదని, గ్రామపటం ఆధారంగా చెరువు హద్దులను నిర్ణయించాలని, తరువాత

వివరాలు 2లో..

## స్వర్ణాంధ్ర పీ-4 లోగోను ఖరారు చేసిన సీఎం చంద్రబాబు




- స్వర్ణాంధ్ర పీ -4పై సమావేశం నిర్వహించిన సీఎం చంద్రబాబు
- పీ -4 అమలుకు రెండు కమిటీలు ఏర్పాటు చేయాలని నిర్ణయించిన సీఎం
- పీ 4 వల్ల సంక్షేమ పథకాల్లో కోత ఉండదన్న సీఎం

వివరాలు 2లో..

## రాష్ట్రంలో 13 పార్టీలకు ఈసీ షాక్.. గుర్తింపు రద్దుకు రంగం సిద్ధం!

- తెలంగాణలో 13 రాజకీయ పార్టీలకు రాష్ట్ర ఎన్నికల సంఘం నోటీసులు
- గత ఆరేళ్లుగా ఏ ఎన్నికల్లోనూ పోటీ చేయకపోవడమే కారణం
- గుర్తింపు ఎందుకు రద్దు చేయకూడదో వివరణ ఇవ్వాలని ఆదేశం
- జిల్లా కలెక్టర్ల ద్వారా పార్టీలకు షోకాజ్ నోటీసులు జారీ
- ఈ నెల 10 లోపు నివేదిక ఇవ్వాలని అధికారులకు సూచన

వివరాలు 2లో..



# సెక్యులర్అంటే మోడీకి భయం..

ప్రధాని మోదీకి సెక్యులర్ అంటే ఎందుకంత భయమని కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే ప్రశ్నించారు. రాజ్యాంగంలోని సెక్యులరిజం, సోషలిజం పదాలను తొలగించాలని బీజేపీ, ఆర్ఎస్ఎస్ చూస్తున్నాయని మండిపడ్డారు. "బీజేపీ తమ పార్టీ రాజ్యాంగంలో సెక్యులరిజం, సోషలిజం పదాలను చేర్చుకున్నది. కానీ దేశ రాజ్యాంగం నుంచి వాటిని తొలగించాలని చూస్తున్నది. ఇది అటూఇటూ కాని వైఖరి" అని ఎద్దేవా చేశారు. రాజ్యాంగం జోలికొస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ప్రజాస్వామ్యం, రాజ్యాంగాన్ని రక్షించేందుకు తాము పోరాటం చేస్తున్నామని.. 'జై బాపు, జై భీమ్, జై సంవిధాన్' నినాదంతో ప్రజల్లోకి వెళ్తున్నామని చెప్పారు. ప్రజలంతా తమతో కలిసి నడవాలని పిలుపునిచ్చారు. శుక్రవారం స్టేట్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో నిర్వహించిన 'సామాజిక న్యాయ సమరభేరి' సభకు ఖర్గే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీపై ఆగ్రహం వ్యక్తం చేశారు. "42 దేశాలు తిరిగానని గొప్పలు చెప్పుకునే మోదీ.. అల్లర్లతో అట్టుడికిన మణిపూర్‌కు ఎందుకు వెళ్లడం లేదు? మణిపూర్ వెళ్లే తీరిక లేదా? లేక మణిపూర్ భారత్‌లో అంతర్భాగం కాదా?" అని నిలదీశారు. యువత, రైతులు, పేదలు కలిసి పోరాడితే తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినట్టే.. ఢిల్లీలోనూ అధికారం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ నాయకత్వంలో దేశాన్ని కాపాడతామన్నారు.

**ట్రంప్ కామెంట్లపై మౌనమెందుకు..?**

పాకిస్తాన్?తో యుద్ధాన్ని మధ్యలోనే ఎందుకు ఆపేశారని ప్రధాని మోదీని ఖర్గే ప్రశ్నించారు. ఆయనకు ఎన్నికలపై ఉన్న శ్రద్ధ.. దేశ భద్రతపై లేదని మండిపడ్డారు. "పాకిస్తాన్‌ను అంతం చేస్తామని గొప్పలు చెప్పిన మోదీ, బీజేపీ నేతలు.. యుద్ధాన్ని మధ్యలో ఎందుకు ఆపారు. ఇందిరాగాంధీ పాకిస్తాన్‌ను రెండు ముక్కలుగా చేసి, బంగ్లాదేశ్‌కు స్వాతంత్ర్యం కల్పించారు. ఆనాడు అమెరికా ఆంక్షలు, ఒత్తిళ్లను ధిక్కరించారు. కానీ మోదీ ఏం చేశారు? పాకిస్తాన్‌తో యుద్ధం మధ్యలోనే ఆపేశారు? యుద్ధం తానే ఆపానని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చెబుతుంటే మోదీ నోరు ఎందుకు మూగబోయింది?" అని ప్రశ్నించారు.

ఇందిరా, రాజీవ్ గాంధీ దేశం కోసం ప్రాణాలు అర్పించారని.. బీజేపీ, ఆర్ఎస్ఎస్ నుంచి ఎవరైనా అలా చేశారా..? అని నిలదీశారు. ఆర్ఎస్ఎస్ స్వాతంత్ర్య సమరంలో ఏనాడూ పాల్గొనలేదని, క్షమాపణ చెప్పాల్సింది వారేనన్నారు. "మోదీ విదేశాంగ విధానంలో ఫెయిల్?అయ్యారు. ఒకప్పటి మిత్ర దేశాలన్నీ, ఇప్పుడు మనకు శత్రువులుగా మారుతున్నాయి. చైనా, పాకిస్తాన్ ఇప్పటికే శత్రు దేశాలుగా ఉంటే.. నేడు నేపాల్ లాంటి దేశాలు కూడా మనకు దూరమవుతున్నాయి. ప్రజాస్వామ్యం, రాజ్యాంగాన్ని కాపాడేందుకు మేం పోరాడుతున్నాం" అని ఖర్గే పేర్కొన్నారు.

**మాటలే చేతల్లేవ్..**

మోదీ మాటలు చెప్పుడు తప్ప, చేతల్లో చూపించడం లేదని ఖర్గే విమర్శించారు. "మోదీ మన్‌కీ బాత్ అంటూ ప్రసంగాలు చేస్తారు. కానీ కామ్‌కీ బాత్ లేదు. ఆయన దేశ ఆర్థిక వ్యవస్థను బర్బాద్ చేశారు. చట్టాలను ఉల్లంఘించారు" అని మండిపడ్డారు. నెహ్రూ, ఇందిరా హయాంలో హైదరాబాద్‌లో 50 కేంద్ర ప్రభుత్వ సంస్థలు స్థాపించారని, సోనియా గాంధీ తెలంగాణ ఇచ్చారని.. మరి తెలంగాణకు మోదీ ఏం తెచ్చారని ప్రశ్నించారు. "2 కోట్ల ఉద్యోగాలు, రైతులకు మద్దతు ధర ఇస్తామని మోదీ అబద్ధాలు చెప్పారు.

ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చారు. ప్రజలు ఇప్పటికైనా జాగ్రత్తగా ఉండాలి. ఎవరేం చేస్తున్నారో గమనించాలి. కాంగ్రెస్ చెప్పినవన్నీ చేసి చూపిస్తున్నది. ప్రజలంతా కాంగ్రెస్‌తో కలిసి నడిస్తే దేశం బాగుపడుతుంది" అని అన్నారు. "కాంగ్రెస్ పేదలు, అణగారిన వర్గాల కోసం పనిచేస్తుంది. మీరు మాకు సహకరించి మద్దతు ఇవ్వండి. మమ్మల్ని విశ్వసించి కాంగ్రెస్?పార్టీకి మద్దతు ఇస్తే.. మీకున్న అన్ని కష్టాలు తీరుతాయి" అని అన్నారు. ప్రజలంతా కాంగ్రెస్‌తో కలిసి నడవకపోతే దేశానికి నష్టం జరుగుతుందన్నారు.

**దేశానికి తెలంగాణ ఆదర్శం..**

బీసీ కులగణనలో దేశానికే తెలంగాణ ఆదర్శంగా నిలిచిందని ఖర్గే అన్నారు. "రాహుల్ గాంధీ చెప్పినట్టు తెలంగాణ ఒక మోడల్‌గా మారింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం కేంద్రంతో పోరాడుతాం. రాష్ట్రంలో ఉచిత బస్సు సౌకర్యం, ఉచిత విద్యుత్, పేదలకు సన్న బియ్యం, రైతు భరోసా లాంటి పథకాలు అమలు చేస్తున్నాం. గత ప్రభుత్వాలు దొడ్డు బియ్యం ఇస్తే ప్రజలు అమ్ముకునేవారు. ఇప్పుడు మేము ప్రజలు తినే సన్న బియ్యం ఇస్తున్నాము. 4.5 లక్షల మంది గిగ్ వర్కర్ల కోసం కొత్త చట్టం తీసుకొస్తున్నాం. రోహిత్ వేముల పేరుతో యువతకు మద్దతిచ్చే చట్టం తీసుకొస్తాం" అని చెప్పారు. తెలంగాణలో గత ప్రభుత్వ హయాంలో అనేక అవినీతి అక్రమాలు జరిగాయని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక అవినీతి పూర్తిగా తగ్గిపోయిందన్నారు.

**సభ సక్సెస్.. కాంగ్రెస్?లో జోష్**

హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో శుక్రవారం సాయంత్రం పీసీసీ ఆధ్వర్యంలో జరిగిన "సామాజిక న్యాయ సమర భేరి" సభ సక్సెస్ కావడంతో రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ కార్యకర్తల్లో ఫుల్ జోష్ కనిపిస్తోంది. సభకు అంచనాలకు మించి కార్యకర్తలు, జనం రావడంతో పీసీసీ నాయకులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. లోకల్ బాడీ ఎన్నికలకు ముందు ఈ సభ సక్సెస్ కావడంతో పార్టీ నాయకత్వం గెలుపుపై ధీమాతో ఉంది. ముఖ్యంగా జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో దీని ప్రభావం స్పష్టంగా కనిపించనుందని ఆ పార్టీ నేతలు అంటున్నారు.

# రాష్ట్రంలో 13 పార్టీలకు ఈసీ షాక్.. గుర్తింపు రద్దుకు రంగం సిద్ధం!

తెలంగాణలో పలు రాజకీయ పార్టీలపై రాష్ట్ర ఎన్నికల సంఘం (ఈసీ) కీలక చర్యలు చేపట్టింది. గత ఆరేళ్లుగా ఎలాంటి ఎన్నికల్లోనూ పోటీ చేయకుండా, కేవలం రిజిస్టర్డ్ పార్టీలుగా మాత్రమే కొనసాగుతున్న 13 పార్టీలకు శుక్రవారం షోకాజ్ నోటీసులు జారీ చేసింది. పార్టీ గుర్తింపును ఎందుకు రద్దు చేయకూడదో స్పష్టమైన కారణాలతో వివరణ ఇవ్వాలని ఈ నోటీసుల్లో ఆదేశించింది. రాష్ట్రంలో ఎన్నికల సంఘం వద్ద రిజిస్టర్ అయి ఉండి ఆరేళ్లకు పైగా ఏ ఎన్నికల బరిలోనూ నిలవని పార్టీలను జాబితా నుంచి తొలగించాలని ఈసీ నిర్ణయించింది. ఈ ప్రక్రియలో భాగంగానే 13 పార్టీలను గుర్తించి చర్యలు ప్రారంభించింది. సంబంధిత పార్టీలకు నోటీసులు అందించే బాధ్యతను ఆయా జిల్లాల కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులకు అప్పగించింది.

ఈ విషయంపై దినపత్రికల్లో, సామాజిక మాధ్యమాల్లో ప్రకటనలు ఇవ్వాలని కూడా జిల్లా అధికారులను ఆదేశించింది. ఆయా పార్టీల నుంచి వివరణ స్వీకరించిన తర్వాత, వాటి గుర్తింపును రద్దు చేయాలా వద్దా అనే దానిపై స్పష్టమైన సిఫార్సులతో కూడిన నివేదికను ఈ నెల 10వ తేదీలోగా సమర్పించాలని స్పష్టం చేసింది. జిల్లాల నుంచి అందిన నివేదికల ఆధారంగా తుది నివేదికను కేంద్ర ఎన్నికల సంఘానికి పంపుతామని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి సుదర్శన్ రెడ్డి తెలిపారు.

**నోటీసులు అందుకున్న పార్టీల వివరాలు**

1. తెలంగాణ కార్మిక రైతు రాజ్యం పార్టీ (హన్మకొండ)
2. ఇండియన్ మైనారిటీస్ పొలిటికల్ పార్టీ (హైదరాబాద్)
3. జాగో పార్టీ (హైదరాబాద్)
4. నేషనల్ పీపుల్స్ కాంగ్రెస్ (హైదరాబాద్)
5. తెలంగాణ లోక్ సత్తా పార్టీ (హైదరాబాద్)
6. తెలంగాణ మైనారిటీస్ ఓబీసీ రాజ్యం (హైదరాబాద్)
7. యువ పార్టీ (హైదరాబాద్)
8. బహుజన్ సమాజ్ పార్టీ (అంబేద్కర్-ఫూలే) (మేడ్చల్ మల్కాజిగిరి)
9. తెలంగాణ స్టూడెంట్స్ యునైటెడ్ ఫర్ నేషన్ పార్టీ (మేడ్చల్ మల్కాజిగిరి)
10. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమైక్య సమితి పార్టీ (రంగారెడ్డి)
11. జాతీయ మహిళా పార్టీ (రంగారెడ్డి)
12. యువ తెలంగాణ పార్టీ (రంగారెడ్డి)
13. తెలంగాణ ప్రజా సమితి (కిషోర్, రావు, కిషన్) (వరంగల్)

# అక్రమ నిర్మాణాల కూల్చివేతకు ఓ పద్ధతి ఉంది

- మొదటి పేజి తరువాయి

బఫర్‌జోన్, ఎఫ్‌టీఎల్‌ను నిర్ణయించాలని పేర్కొంది. మీకు మీరుగా అక్రమ నిర్మాణమని నిర్ధారించి కూల్చివేయడం సరికాదంది. సున్నం చెరువు ఎఫ్‌టీఎల్‌ను నిర్ధారించకుండా, ఎలాంటి నోటీసులు జారీ చేయకుండా, సర్వే నిర్వహించకుండా అక్రమ నిర్మాణాల పేరుతో హైడ్రా కూల్చివేత చర్యలు చేపట్టడాన్ని సవాలు చేస్తూ ఎస్ఐఈటీ మారుతి హిల్స్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ మరో ఆరుగురు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై జస్టిస్ సి.వి.భాస్కర్‌రెడ్డి విచారణ చేపట్టారు. పిటిషనర్ తరఫు న్యాయవాది ఎం.వి.దుర్గాప్రసాద్ వాదనలు వినిపిస్తూ ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా హైడ్రా జోక్యం చేసుకుంటోందని తెలిపారు. హైడ్రా తరఫు న్యాయవాది కౌటూరి పవన్‌కుమార్ వాదనలు వినిపిస్తూ శేరిలింగంపల్లి మండలం గుట్టలబేగంపేట సర్వే నం.12, 13, అల్లాపూర్ సర్వే నం.31లో పిటిషనర్లతో పాటు దాని ప్రభావం ఉన్న అందరికీ నోటీసులు జారీచేసి సర్వే నిర్వహించాలంటూ మార్చిలో హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. అప్పటివరకు యథాతథస్థితి కొనసాగించాలని ఆదేశాలిచ్చిందని, ఈ ఉత్తర్వులను అడ్డుపెట్టుకుని పిటిషనర్లు ఈ సర్వే నంబర్లలోని బోర్ల నుంచి కలుషిత నీటిని ట్యాంకర్ల ద్వారా ప్రజలకు సరఫరా చేస్తున్నారన్నారు. వర్షాకాలం వస్తున్నందున చెరువులను పునరుద్ధరించాల్సి ఉందని లేదంటే లోతట్టు ప్రాంతాలు ముంపునకు గురవుతాయన్నారు. ఇరుపక్షాల వాదనలను పరిగణనలోకి తీసుకున్న న్యాయమూర్తి.. అక్రమ నిర్మాణాలైనా తొలగించడానికి ఓ విధానం ఉందని వ్యాఖ్యానించారు. యథాతథస్థితి కొనసాగించాలంటూ ఉత్తర్వులు జారీ చేసిన ప్రాంతంలోని బోర్ల నుంచి పిటిషనర్లు నీటిని తరలిస్తుంటే ఆ వాహనాలను సీజ్ చేయాలని, వాటిని విడుదల చేయరాదని ఆదేశించారు. గుట్టలబేగంపేటలోని సర్వే నం.12, 13, అల్లాపూర్ సర్వే నం.31కి సంబంధించి పిటిషనర్లు సమర్పించిన అన్ని పత్రాలను పరిశీలించిన తరువాత వివాదం లేని పక్షంలో చెరువు పునరుద్ధరణ పనులకు అనుమతి కోరుతూ హైకోర్టుకు దరఖాస్తు చేయాలని హైడ్రాకు ఆదేశాలు జారీ చేశారు. అప్పటివరకు ఈ సర్వే నంబర్లలో యథాతథస్థితిని కొనసాగించాలంటూ విచారణను ఈనెల 17కు వాయిదా వేశారు.

# కుత్తుకలు కోస్తామంటే బెదిరిపోం

- మొదటి పేజి తరువాయి

ప్రాధాన్యంగా ప్రకాశం పశ్చిమ ప్రాంతానికి జలజీవన్ మిషన్ నిధులు భారీఎత్తున వెచ్చిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని ఐదు నియోజకవర్గాల్లో 10 లక్షల మందికి తాగునీరందనుందని తెలిపారు. ఈ పథకాన్ని ఏడాదిన్నరలో పూర్తిచేస్తామని చెప్పారు.మార్కాపురంలో తాగునీటి పథకం శిలాఫలకం ఆవిష్కరిస్తున్న ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్. చిత్రంలో బాలినేని శ్రీనివాసరెడ్డి, మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి, షేక్ రియాజ్, దామచర్ల జనార్దనరావు, విజయ్‌కుమార్, కందుల నారాయణరెడ్డి, డీబీవీ స్వామి, ఆనం రామనారాయణరెడ్డి, మాగుంట శ్రీనివాసులరెడ్డి, బాలాజీ తదితరులు

**జలజీవన్‌కు ప్రాణం పోశాం..**

2019-24 మధ్య కాలంలో జలజీవన్ పథకం కింద రాష్ట్రానికి రూ.26,000 కోట్లు కేటాయిస్తే, రాష్ట్రం మ్యాచింగ్ గ్రాంటు ఇవ్వకపోవడంతో నిధులు మురిగిపోయాయని పవన్ తెలిపారు. కేవలం రూ.4,000 కోట్లు ఖర్చు చేశారని, అవి కూడా కేవలం పైపులు వేసి వదిలేశారన్నారు. కనీసం నీళ్లు ఎక్కడ నుంచి వస్తాయనే ఆలోచన కూడా చేయలేదని ఆరోపించారు. తాము అధికారంలోకి వచ్చిన తరువాత కేంద్ర ప్రభుత్వాన్ని అడిగితే జలజీవన్‌కు నిధులను ఆపేశారని.. దీంతో తాను, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వెళ్లి జలశక్తి మంత్రిని కలిసి విన్నవించామన్నారు. ప్రకాశంతో పాటు అనంతపురం, పల్నాడు, శ్రీకాకుళం ప్రాంతాలకు నీరందించేందుకు రూ.86,000 కోట్లు అవసరమవుతాయని వివరించామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వంపై నమ్మకంతో భారీఎత్తున నిధులు ఇస్తున్నారన్నారు. పార్లమెంట్ సభ్యులను పెద్దసంఖ్యలో గెలిపించడంతోనే ఇదంతా జరుగుతోందని ఆయన వివరించారు. మార్కాపురంలోని చెన్నకేశవస్వామి దేవస్థానం భూముల ఆక్రమణల గురించి ప్రస్తావిస్తూ.. వైకాపా నాయకులు దేవాదాయ శాఖ భూములను పెద్దఎత్తున ఆక్రమించారని వాటిపై చర్యలు తీసుకోవాలని వేదికపై ఉన్న దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి కోరారు.

**కూటమిలో ఒకరికొకరం గౌరవించుకోవాలి..**

కూటమి ప్రభుత్వంలో తెదేపా, జనసేన, భాజపా నాయకులు ఒకరికొకరు గౌరవం ఇచ్చి పుచ్చుకోవాలని పవన్ కల్యాణ్ నాయకులకు హితవు పలికారు. ఒకరు ఎక్కువ, మరొకరు తక్కువ కాదన్నారు. తల్లిదండ్రులు తిట్టుకుంటూ లేస్తే.. పిల్లలు కొట్టుకుంటూ లేస్తారని, గ్రామస్థాయిలో నాయకుల మధ్య కొన్ని ఇబ్బందులున్నా అంతా కలిసికట్టుగా ముందుకెళ్లాలని సూచించారు. 'భాజపా లేకుంటే జలజీవన్ నిధులు ఇన్ని రావని తెలిపారు. చంద్రబాబుకు పాలనలో అపార అనుభవం ఉంది.. నాకు పోరాడే శక్తి ఉంది.. అనుభవం లేదు..' అని పవన్ అన్నారు. గత పాలకులు రెచ్చగొట్టినా రెచ్చిపోవద్దని హితవు పలికారు. కూటమి ప్రభుత్వం చిన్న మొక్కగా ఉందని, 15 ఏళ్ల స్థిరత్వం ఇస్తే తప్ప అభివృద్ధి సాధ్యం కాదన్నారు. అందుకే పదిహేనేళ్లు కలిసి ఉందామని చెబుతున్నానన్నారు. తనకు పార్టీ కంటే, కూటమి ప్రభుత్వం కంటే ప్రజల సంక్షేమమే ముఖ్యమని ఆయన పేర్కొన్నారు.

**అందుకే బాలినేనిని తీసుకున్నాం**

మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి మార్కాపురం సభావేదికపై కూర్చోవడం చర్చనీయాంశమైంది. ప్రసంగం చివర్లో పవన్ కల్యాణ్ ఆయన గురించి మాట్లాడుతూ బాలినేని రాజకీయం ఎలా చేయాలో తెలిసిన వ్యక్తి అని, సమస్యలపై బలంగా మాట్లాడతారన్నారు. తనకు అన్నివిధాలా సాయంగా నిలిచారని తెలిపారు. కక్ష సాధింపులకు పాల్పడే వ్యక్తి కాదని పేర్కొన్నారు. కుటుంబంలోకి కొత్త సభ్యులు వచ్చినప్పుడు కొన్ని ఇబ్బందులుంటాయని సర్దుకుపోవాలని వివరించారు. అంతా కలిసి ప్రకాశం జిల్లా అభివృద్ధికి కృషి చేయాలన్నారు. సభలో మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి, ఎమ్మెల్యేలు, వివిధ కార్పొరేషన్ల ఛైర్మన్లు, అధికారులు పాల్గొన్నారు.

# స్వర్ణాంధ్ర పీ-4 లోగోను ఖరారు చేసిన సీఎం చంద్రబాబు

స్వర్ణాంధ్ర పీ-4 లోగోను ముఖ్యమంత్రి చంద్రబాబు ఖరారు చేశారు. స్వర్ణాంధ్ర - పీ4 ఫౌండేషన్ తొలి జనరల్ బాడీ సమావేశం ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో శుక్రవారం జరిగింది. జూమ్ ద్వారా జరిగిన ఈ సమావేశంలో పీ4 పథకం సమర్థవంతంగా అమలు చేసేందుకు రెండు కమిటీలు ఏర్పాటు చేయాలని చంద్రబాబు నిర్ణయించారు.పీ4 అమలు, పర్యవేక్షణ కొరకు జిల్లా, నియోజకవర్గ స్థాయిలో చాప్టర్లు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. కమిటీల్లో ఇన్?ఛార్జి మంత్రులు, ఎంపీలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు సభ్యులుగా ఉంటారని చెప్పారు.పీ4 అమలులో బాపట్ల జిల్లా ప్రథమ స్థానంలో నిలిచిందని ముఖ్యమంత్రి అన్నారు. ఆగస్టు 15 నాటికి 15 లక్షల బంగారు కుటుంబాలు, లక్ష మంది మార్గదర్శులను గుర్తించాలని నేతలు, అధికారులకు చంద్రబాబు సూచించారు.ం౦అయితే, ఈ పథకం అమలుపై ప్రజల్లో పలు అనుమానాలు ఉన్నాయని ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకురాగా, ఆయన ఆ అనుమానాలను నివృత్తి చేశారు. పీ4 వల్ల సంక్షేమ పథకాల్లో కోత ఉండదని స్పష్టం చేశారు. ఇది సంక్షేమానికి అదనమని తెలిపారు. పీ4 పథకంపై ప్రజల్లో ఉన్న అపోహలను నేతలు, అధికారులు తొలగించాలని సూచించారు. బంగారు కుటుంబాలకు సరైన సమయంలో సహకారం, నిరంతర గైడెన్స్ ఇవ్వడం మార్గదర్శుల బాధ్యతగా తీసుకోవాలని చెప్పారు.

# ఆసుపత్రి నుంచే కేసీఆర్ రాజకీయ సమీక్ష.. ప్రజా సమస్యలపై నేతలతో చర్చ

బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆరోగ్య పరీక్షల నిమిత్తం ఆసుపత్రిలో చేరినప్పటికీ రాష్ట్ర రాజకీయాలు, ప్రజా సమస్యలపై దృష్టి సారించారు. సోమాజిగూడలోని యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆయన శుక్రవారం తనను పరామర్శించేందుకు వచ్చిన పార్టీ ముఖ్య నేతలతో సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో నెలకొన్న తాజా పరిస్థితులపై ఆయన ఆసుపత్రిలోనే సుదీర్ఘంగా చర్చించడం ప్రాధాన్యత సంతరించుకుంది.

ఆయనను పరామర్శించేందుకు కేటీఆర్, హరీశ్ రావుతో పాటు పలువురు ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, పార్టీ సీనియర్ నాయకులు ఆసుపత్రికి తరలివచ్చారు. ఈ సందర్భంగా వారితో ముచ్చటించిన కేసీఆర్, రాష్ట్రంలోని రైతుల ఇబ్బందులు, వ్యవసాయ రంగంలోని సంక్షోభం, సాగునీటి సమస్యలు వంటి అంశాలపై ఆరా తీశారు.ముఖ్యంగా, రైతులకు యూరియా కొరత తీవ్రంగా వేధిస్తోందని, బనకచర్ల విషయంలో ప్రభుత్వ వైఖరి సరిగ్గా లేదని పలువురు నేతలు కేసీఆర్ దృష్టికి తీసుకు వెళ్లినట్లు తెలుస్తోంది. నేతలు వెల్లడించిన క్షేత్రస్థాయి వివరాలను కేసీఆర్ ఓపికగా విన్నారు. ప్రస్తుత పరిణామాలపై వారి నుంచి అభిప్రాయాలు, ఫీడ్‌బ్యాక్ తీసుకున్నారు.

# శ్రీశైలం తెదేపాలో భగ్గుమన్న వర్గ విభేదాలు

- మొదటి పేజి తరువాయి

శుక్రవారం ఉదయం ఆత్మకూరు వచ్చారు. కార్యక్రమానికి ఇంకా సమయం ఉండటంతో మాజీ మంత్రి ఏరాసు ప్రతాపరెడ్డి ఇంట్లో అల్పాహారానికి వెళ్లారు. 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో భాగంగా ప్రతాపరెడ్డి ఇంటి పక్కనే ఉన్నవారిని కలిసేందుకు ఎంపీ వెళ్లారు.

విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే రాజశేఖర్‌రెడ్డి అనుచరులు ఎంపీని అడ్డుకున్నారు. స్థానికంగా తమకు సమాచారం ఇవ్వకుండా.. ప్రొటోకాల్ ప్రకారం ఎమ్మెల్యే పాల్గొనకుండా నియోజకవర్గంలో ఎలా పర్యటిస్తారంటూ ఆమెను నిలదీశారు. ఎమ్మెల్యే అనుచరులకు, ఎంపీకి మాటామాటా పెరిగింది. దీంతో ఆమె కారులో తన కార్యాలయానికి వెళ్లిపోయారు. దీనంతటికీ ఏరాసు ప్రతాపరెడ్డే కారణమని భావించిన బుడ్డా వర్గీయులు పెద్దసంఖ్యలో ఆయన ఇంట్లోకి చొరబడ్డారు. ఏరాసుపై చేయి చేసుకున్నారు. పోలీసులు తెదేపా కార్యకర్తలను వెళ్లగొట్టారు. ఏరాసుకు డీఎస్పీ నచ్చజెప్పి తన కారులో ఆత్మకూరు పొలిమేర దాటించారు.

**ఏరాసు ఇంటిపై దాడి చేస్తున్న ఎమ్మెల్యే బుడ్డా వర్గీయులు**

**ఎంపీడీవో కార్యాలయం వద్దకు చేరుకుని..**

ఎంపీ శబరి ఆత్మకూరు ఎంపీడీవో కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన శిబిరానికి వస్తారని ఎమ్మెల్యే వర్గీయులు అక్కడికి చేరుకున్నారు. విషయం తెలిసి శబరి 2 గంటలపాటు తన కార్యాలయంలోనే

ఉండిపోయారు. డీఎస్పీ ఎంపీడీవో కార్యాలయం వద్దకు వచ్చి ఎంపీ శిబిరం వద్దకు రారని చెప్పడంతో కార్యకర్తలు వెళ్లిపోయారు. మధ్యాహ్నం 2 గంటలకు ఎంపీ ఆత్మకూరు నుంచి వెనుదిరిగారు.

ఎంపీ, ఎమ్మెల్యేలను వివరణ కోరిన అధిష్ఠానం

ఈ వివాదంపై పార్టీ అధిష్ఠానం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఎంపీ, ఎమ్మెల్యేలను క్రమశిక్షణ కమిటీ ముందు హాజరై వివరణ ఇవ్వాలని ఆదేశించినట్టు సమాచారం. ప్రతాపరెడ్డినీ పిలిపించి మాట్లాడనున్నారు.

# అంతర్జాతీయ వేదికపై తెలుగు తేజం.. ఐటీయూ డైరెక్టర్ పదవికి ఏపీ మహిళ నామినేషన్

అంతర్జాతీయ స్థాయిలో ఓ తెలుగు మహిళ అరుదైన గౌరవాన్ని అందుకున్నారు. ఐక్యరాజ్యసమితికి చెందిన ఇంటర్నేషనల్ టెలికమ్యూనికేషన్ యూనియన్ (ఐటీయూ) రేడియో కమ్యూనికేషన్ బ్యూరో డైరెక్టర్ పదవికి భారత అధికారిక అభ్యర్థిగా రేవతి మన్నెపల్లిని కేంద్ర ప్రభుత్వం నామినేట్ చేసింది. ఈమె స్వస్థలం ఆంధ్రప్రదేశ్‌లోని తిరుపతి జిల్లా సూళ్లూరుపేట కావడం విశేషం. ఈ పదవికి ఆమె ఎన్నికైతే, బ్యూరోకు నాయకత్వం వహించిన తొలి మహిళగా చరిత్ర సృష్టిస్తారు.ఈ విషయాన్ని కేంద్ర కమ్యూనికేషన్ల శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా అధికారికంగా ప్రకటించారు. "2027-30 కాలానికి ఐటీయూ రేడియో కమ్యూనికేషన్ బ్యూరో డైరెక్టర్ పదవికి భారత అభ్యర్థిగా నామినేట్ అయిన రేవతికి హృదయపూర్వక శుభాకాంక్షలు. ఆమె విజయం సాధించి, భారత విజన్‌ను ప్రపంచస్థాయికి తీసుకెళ్లాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను" అని సింధియా పేర్కొన్నారు. ఈ పదవికి సంబంధించిన ఎన్నికలు 2026లో జరగనున్నాయి.రేవతి మన్నెపల్లి తన స్వగ్రామంలో తొలి ఇంజినీర్‌గా నిలిచి, ఇప్పుడు అంతర్జాతీయ స్థాయిలో కీలక పదవికి పోటీపడే స్థాయికి ఎదగడం ఆమె ప్రయాణానికి నిదర్శనం. హైదరాబాద్‌లోని జేఎన్‌టీయూలో బీటెక్ పూర్తి చేసిన ఆమె, షార్‌లో ఇంజినీర్‌గా తన కెరీర్‌ను ప్రారంభించారు. ఏఎస్ఎల్వీ, పీఎస్ఎల్వీ ప్రయోగాల్లో కీలక పాత్ర పోషించారు. ఆ తర్వాత బార్క్‌లో శాస్త్రవేత్తగా కూడా సేవలందించారు.గత కొన్నేళ్లుగా అంతర్జాతీయ స్థాయిలో టెలికాం రంగంలో రేవతి కీలక పాత్ర పోషిస్తున్నారు. ప్రస్తుతం ఆమె జెనీవాలోని ఇంటర్నేషనల్ రేడియో రెగ్యులేషన్ బోర్డులో సభ్యురాలిగా కొనసాగుతూ, డిపార్ట్‌మెంట్ ఆఫ్ టెలికమ్యూనికేషన్స్‌లో జాయింట్ వైర్‌లెస్ అడ్వైజర్‌గా ఉన్నారు. 2017లో భారత్ ప్రయోగించిన దక్షిణాసియా శాటిలైట్‌కు ఆర్బిటల్ హక్కులు సాధించడంలో ఆమె కృషి ఎంతో ఉంది. 6జీ, స్పెక్ట్రమ్ పాలసీల రూపకల్పనలో కూడా భారత ప్రభుత్వానికి ఆమె సలహాలు అందిస్తున్నారు.

## పాలేరు టెన్నల్ పనుల్లో అవకతవకలు

- టెండర్ ప్రక్రియ లేకుండా పనులు ప్రారంభించడం ఏంటి
- 15 కోట్ల ఖర్చుపై వివరాలు వెల్లడించాలి
- యూ టీ పనులు ఆలస్యమైతే మళ్ళీ రైతులకు నష్టం
- బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు
- పాలేరు అసెంబ్లీ ఇంచార్జ్ నున్నా రవికుమార్
- అండర్ టర్నల్ నిర్మాణ పనులు పరిశీలించిన బిజెపి నేతలు



**సి కె న్యూస్ ప్రతినిధి:**పాలేరు సాగర్ ఎడమ కాలువ అండర్ టెన్నల్ నిర్మాణ పనులపై బీజేపీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. నాణ్యత ప్రమాణాలు పాటించకపోవడంపై ఆందోళన వ్యక్తం చేసిన బీజేపీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు, టెండర్ ప్రక్రియకు విరుద్ధంగా కాంట్రాక్టులు అప్పగించారని ప్రభుత్వంపై ఆరోపణలు గుప్పించారు. శుక్రవారం పాలేరు అసెంబ్లీ ఇంచార్జ్ నున్నా రవికుమార్ ఆధ్వర్యంలో బీజేపీ జిల్లా నాయకుల బృందం పాలేరు వద్ద జరుగుతున్న అండర్ టెన్నల్ పనులను పరిశీలించింది. అనంతరం మీడియాతో మాట్లాడుతూ నాయకులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.

గత ఏడాది అకస్మాత్తుగా సంభవించిన భారీ వర్షాలకు నాగార్జునసాగర్ ఎడమ కాలువకు అనుసంధానంగా ఉండే అండర్ టెన్నల్ కొట్టుకుపోయిన విషాద ఘటనను వారు గుర్తు చేశారు. కాలువ తెగిపోవడం వల్ల ఆయకట్టు రైతులు పంటలు నష్టపోయారని, సాగు నిష్ప్రయోజనమై రైతులు అప్పుల్లో మునిగిపోయారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అనుభవం మరువకముందే ప్రభుత్వం తగిన గమనిక తీసుకోకుండా మరోసారి అదే తప్పిదాన్ని పునరావృతం చేస్తుందన్న అభిప్రాయాన్ని వారు వ్యక్తం చేశారు. ఈ నిర్మాణ పనులకు సంబంధించి ప్రభుత్వం ఇప్పటి వరకు రూ.15 కోట్ల రూపాయలు ఖర్చు చేసినట్లు చెబుతూనే, దానికి సంబంధించిన పూర్తి వివరాలను వెల్లడించకుండా మౌనాన్ని పాటిస్తోందని బీజేపీ విమర్శించింది.

కాంట్రాక్టు పద్ధతిలో పనులను అప్పగించడంలో అనేక అనుమానాస్పద అంశాలున్నాయని నేతలు తెలిపారు. పారదర్శకత లేకుండా టెండర్లను పక్కనపెట్టి ఇష్టానుసారంగా పనులను అప్పగించడం న్యాయపరంగా కూడా తప్పుపట్టదగిన చర్య అని పేర్కొన్నారు. అధికారుల నిర్లక్ష్యంతో పనులు నత్తనడకన సాగుతున్నాయని, వర్షాకాలం ఇప్పటికే ప్రారంభమైన నేపథ్యంలో ఈ పరిస్థితి రైతులకు మరోసారి చేదు అనుభవాన్ని మిగిల్చే అవకాశముందని హెచ్చరించారు. తక్షణమే పనులను వేగవంతం చేయకపోతే సాగర్ జలాలు ఆయకట్టుకు చేరక మళ్లీ పంటలు నష్టపోవడం అనివార్యమవుతుందన్న భావన రైతుల మధ్య వ్యాపిస్తోంది.

పనుల్లో నాణ్యత లేకపోవడం స్పష్టంగా కనిపిస్తున్నందున వాటిపై సాంకేతిక పరిశీలన జరిపించాలని, నిధుల వినియోగంపై సమగ్ర ఆడిట్ చేపట్టాలని బీజేపీ డిమాండ్ చేసింది. నిర్మాణ ప్రక్రియలో జరుగుతున్న అన్ని ఖర్చుల వివరాలను ప్రభుత్వం తక్షణమే బహిరంగ పరచాలని కోరారు. లేకపోతే ప్రజా సంఘాలతో కలిసి ఆందోళన కార్యాచరణ చేపడతామంటూ బీజేపీ నేతలు స్పష్టంగా హెచ్చరించారు. ఇది కేవలం రాజకీయ విమర్శ కాదు, రైతుల హక్కులను కాపాడే పోరాటమని వారు స్పష్టం చేశారు.

ఈ అంశంపై ప్రభుత్వం స్పందించే వరకు బీజేపీ కార్యకర్తలు కలెక్టరేట్ స్థాయిలో నిరసనలు, మండల కేంద్రాల్లో ప్రజా చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. పాలేరు అండర్ టెన్నల్ పనులు పూర్తవకపోతే, ఖమ్మం జిల్లాలో పలు మండలాలకు సాగర్ జలాల చేరిక కష్టమవుతుందని బీజేపీ హెచ్చరించింది. రైతుల జీవనాధారమైన కాలువల పనులపై నిర్లక్ష్యం ప్రదర్శించడం క్షమించలేని తప్పు అని బీజేపీ నాయకులు నొక్కి చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు నున్నా రవికుమార్,ఈ వి రమేష్, మందడపు సుబ్బారావు, రవి రాథోడ్, కోటమర్తి సుదర్శన్, హట్యా నాయక్ , గుత్తా వెంకటేశ్వరరావు, గడ్డం వెంకటేశ్వర్లు, పుణ్యవతి , పాగర్తి సుధాకర్ , జాటోత్ మధు నాయక్, బజ్జూరి మల్లారెడ్డి, బెల్లం మురళి, గుండా ఉపేందర్ రెడ్డి, రజిని రెడ్డి,మణి, మేకల నాగేందర్, జ్వాలా గౌడ్, రవీందర్ తదితర భారతీయ జనతా పార్టీ నాయకులు పాల్గొన్నారు

## చేయూత పించన్లపై అవగాహన కార్యక్రమం.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్), జూలై 04,**ముఖ్య కార్యనిర్వహణాధికారి, సెర్ప్, హైదరాబాద్ , గ్రామీణాభివృద్ధి శాఖ ఎన్ ఎస్ ఏపీ డివిజన్ భారత ప్రభుత్వం వారి ఆదేశానుసారం04 జులై 2025 న ఉదయం జిల్లా కలెక్టర్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ఆధ్వర్యంలో జిల్లాలోని మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మున్సిపల్ కమీషనర్లు, పోస్టల్ అధికారులకు, పంచాయితీ కార్యదర్శులకు, బిల్ కలెక్టర్లుకు చేయూత పెన్షన్ సెక్షన్ క్లర్కులకు జిల్లాస్థాయిలో అవగాహన శిక్షణ కార్యక్రమం నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమంలో 10 రకాల చేయూత పెన్షన్ల గురించి సెర్ప్ హైదరాబాద్ నుండి విచ్చేసిన గోపాలరావు, డైరెక్టర్ సామాజిక భద్రత అందరికి అవగాహన కల్పించటం జరిగింది. ఈ కార్యక్రమానికి శ్రీమతి యం. విద్యాచందన, డి.ఆర్.డి.ఓ.శ్రీమతి నాగలక్ష్మి ముఖ్య కార్యనిర్వహణాధికారి జిల్లా పరిషత్ చంద్రశేఖర్ డిప్యూటి సి.ఇ.ఓ. జిల్లా పరిషత్ చంద్రమౌళి, జిల్లా పంచాయితీ అధికారి,నీలేష్, సెర్ప్ – అదనపు డి.ఆర్.డి.ఓ.సెర్ప్, హైదరాబాద్ కార్యాలయం నుండి కె. చంద్రశేఖర్, ఎస్ పి ఎం , రవి, ఏపిఎం లోకేష్ టెక్నికల్ అసిస్టెంట్ వారు హాజరవ్వటం జరిగింది.

## ఎస్ఐని మర్యాదపూర్వకంగా కలిసిన యాదాద్రి భువనగిరి జిల్లా బీసీ సంఘం ప్రధాన కార్యదర్శి సజ్జు.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జులై 4.** యాదాద్రి భువనగిరి జిల్లా బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా వలిగొండ మండలం నాగారం గ్రామానికి చెందిన పంజా సజావర్ అలీ సజ్జు భాయ్ నియామకమైన సందర్భంగా శుక్రవారం వలిగొండ ఎస్ఐ యుగేందర్ గౌడ్ ను స్థానిక పోలీస్ స్టేషన్ లో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో మండల నాయకులు పోలు నాగయ్య గౌడ్ యూత్ నాయకులు పలుసం రాజు గౌడ్ లు పాల్గొన్నారు

# తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య.




- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూలై 04,** తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య అని కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. శుక్రవారం బిసి సంక్షేమ ఆధ్వర్యంలో ఐ డి ఓ సి కార్యాలయం సమావేశ మందిరంలో దొడ్డి కొమురయ్య వర్ధంతి ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ కొమురయ్య చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమికోసం, భుక్తి కోసం, విముక్తి పోరాటాన్ని చేసిన.ల్ మహనీయుడు కొమురయ్య అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటం మాట వినపడగానే మొట్ట మొదట గుర్తుకొచ్చేది దొడ్డి కొమురయ్య పేరేనని ఆయన తెలిపారు.

దొరల దురాగతాలను ఎదిరించిన గొప్ప వీరుడు దొడ్డి కొమురయ్య అని చెప్పారు. వరంగల్ జిల్లాలోని సాధారణ గొర్రె కాపరుల కుటుంబంలో జన్మించిన కొమురయ్య తెలంగాణ మహోన్నత ఉద్యమానికి ఆధ్యుడయ్యాడని అన్నారు .తెలంగాణ సాయుధ పోరాటంలో ముందుగా ప్రాణాలను త్యాగం చేసి ఉద్యమానికి ఊపిరి పోసాడని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, బీసీ సంక్షేమ అధికారిని ఇందిర, జిల్లా ఉపాధి కల్పనాధికారి శ్రీరామ్, క్రీడల అధికారి పరంధామ రెడ్డి, కలెక్టరేట్ పరిపాలన అధికారి అనంత రామకృష్ణ, కురుమ సంఘ సభ్యులు దూడల బుచ్చయ్య, లింగయ్య, రవికుమార్, చంద్రశేఖర్, దూడల కిరణ్, సుంక ప్రవీణ్, కోటిలింగం, సంపత్ కుమార్, కే రవి మరియు కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వేములపల్లిలో ఉచిత అల్పాహార కార్యక్రమం



**సీకె న్యూస్ వేములపల్లి జులై04:** వేములపల్లి మండల కేంద్రానికి సంబంధించినటువంటి ఉగ్గే లింగయ్య 26వ వర్ధంతి సందర్భంగ అతని కుమారులైనటువంటి ఉగ్గే మునీశ్వర్,ఉగ్గే శివకుమార్ ఆధ్వర్యంలో స్థానిక బసవ హొటల్ లో గ్రామ ప్రజలకు మరియు బాటసారులకు ఉచిత ఆల్పా హార కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగ ఉగ్గే మునీశ్వర్ మాట్లాడుతూ మా నాన్న ఉగ్గే లింగయ్య గతంలో వేములపల్లి గ్రామంలో ఉంటూ పలు రకాల నాటువైద్యాన్ని ఉచితంగ గ్రామ మరియు మండల సుదూర ప్రాంత ప్రజలకు అందించారని ఆయన చూపిన బాటనే మేము కూడా కొనసాగిస్తున్నామని అన్నారు.ఆయన ప్రతి వర్ధంతి సందర్భంగా ఏదో ఒక కార్యక్రమం నిర్వహిస్తామని ఈ సంవత్సరం ఉచిత ఆల్పా హర కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో అమరారపు తిరుమలేష్,పగడాల రవి, యమహా చారి,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

## కార్గే భారీ బహిరంగ సభకు బయలుదేరిన ఒలిగొండ యూత్ సభ్యులు.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జూలై 4.**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ.

ఈ రోజు హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో జరిగే ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే గారి భారీ భహిరంగ సభకు భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారి పిలుపుమేరకు వలిగొండ మండల యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బయలుదేరడం జరిగింది.

## పొలాలకు దారి సమస్య, తక్షణం పరిష్కరించాలి -రైతులు



**పెబ్బేరు మండలం జూలై/4( సి కే న్యూస్)**పెబ్బేరు ఉమ్మడి మండలంలోని తాటిపాముల శివారులో ఉన్న భీమా ప్రాజెక్టు కు సంబంధించిన కాలువకు ఇరువైపుల ఉన్న భూములకు వెళ్లడానికి ఎటువంటి దారి సౌకర్యం లేనందున కంచిరావుపల్లి మరియు తాటిపాముల గ్రామాలకు సంబంధించిన రైతులకు వ్యవసాయ పనులు చేసుకోవడానికి కానీ ఎదైన ఎమర్జెన్సీ ఉన్న రైతులు ప్రాణాల మీదికి తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఉంది కావున ఇన్స్పెక్షన్ వే ఉన్న కూడా కొందరు ఆక్రమించుకున్నందున రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.కావున పై విషయాన్ని సంబంధిత ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ కి పెబ్బేరు పి జే పి క్యాంపు ఆఫీస్ కి వెళ్లి పిర్యాదు చేసి సమస్య పరిష్కరించగలరని కోరడమైనది. కార్యక్రమం లో ఆయా సంబంధిత రైతులు, బాప్రెడ్డి ,వడ్డె రమేష్ ,రాజుగౌడ్ ,ముస్తాక్, ఖాజా తదితరులు పాల్గొన్నారు.

## పెబ్బేరు లో ముగిసిన వారాహి గుప్త నవరాత్రులు....




- నవరాత్రులు పురస్కరించుకొని ఆలయంలో అన్న ప్రసాద వితరణ...
- శ్వేత వారాహి అవతారంలో అమ్మవారు భక్తులకు దర్శనం...

**పెబ్బేరు మండలం జూలై/4(సి కే న్యూస్)**వనపర్తి జిల్లా పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలోని శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవి సన్నిధానంలో శ్రీ వారాహి గుప్త నవరాత్రులు చివరి (తొమ్మిదవ) రోజు సందర్భంగా ఆలయంలో "కారెడ్డి. నాగిరెడ్డి" సౌజన్యంతో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.

అమ్మవారు ఎనిమిది రోజులపాటు అభిషేకాలతో ప్రత్యేక అలంకరణలతో, వివిధ రూపాల్లో భక్తులకు దర్శనం ఇచ్చింది. చివరి రోజు కావున శ్రీ లలితా త్రిపుర సుందరి దేవి అమ్మవారి కి "పంచవస్త్రాలతో" ప్రత్యేక అలంకరణ చేశారు. అలాగే శ్రీ వారాహి దేవి అమ్మవారికి "నోట్ల కట్టలతో" అలంకరించి, శ్వేతా వారాహి అవతారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చింది. సాయంత్రం మహిళలచే దీపాలంకరణతో, అమ్మవారికి పంచామృతాలతో అభిషేకాలు, అష్టోత్తరాలు, కుంకుమార్చన, లలిత సహస్రనామ పారాయణం, ప్రత్యేక మంగళహారతులు, భజన సంకీర్తనలతో మొదలగు కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వితరణ అల్పార కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు గోవర్ధనాచారి మాట్లాడుతూ....వారాహి గుప్తా నవరాత్రుల్లో అమ్మవారి దీక్ష తీసుకొని లేదా నిత్యం పూజలో పాల్గొని, లేదా అమ్మవారి సేవలో ఉన్న భక్తులకు కోరిన కోరికలు తీర్చే అమ్మాని, నరదిష్టి ఉన్న, శత్రువుపీడలున్న, భూతగాదాలు, కోర్టుతగాదాలో ఇబ్బంది పడుతున్న వారికి అండగా ఉండే అమ్మా....

వారాహి దేవి అని ఆలయ అర్చకులు తెలియజేశారు.ఈ కార్యక్రమానికి హాజరైన స్థానిక ఎస్సై యుగేందర్ రెడ్డికి ఆలయ ప్రధాన కార్యదర్శి వడ్డే.ఈశ్వర్ సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ కర్రే స్వామి, టీటీడీ సేవకులు సితార వెంకటేశ్వర్లు, పున్న శ్రీనివాసులు, వీరబొజ్జాచారి, ఆర్ఎన్ఆర్,మేకల.ఎల్లయ్య, ప్రదీప్ గౌడ్, బాలవర్ధన్, నారాయణ, శాంతన్న, అనిల్ కుమార్ గౌడ్, బాలగౌడ్, ఆర్ఎన్ఆర్ , తదితరులు పాల్గొన్నారు.

## బాల్యవివాహాల నిరోధక చట్టం అవగాహన సదస్సు




**సీకే న్యూస్ జులై 4 హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్:**ధర్మసాగర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో మండల పరిషత్తు అభివృద్ధి అధికారి అనిల్ కుమార్ అధ్యక్షతన" బాల్య వివాహాలు నిరోధక చట్టం అవగాహన" విషయాల" న్యాయ విజ్ఞాన సదస్సు" నిర్వహించారు . ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా జడ్జి దేశ్ పాండే మాట్లాడుతూ 18 ఏళ్లు నిండకుండా అమ్మాయికి 21 ఏళ్లు నిండకుండా అబ్బాయికి పెళ్లి చేయడం అంటే బాల్య వివాహం అన్నట్టే లెక్క. బాల్యవివాహాల వల్ల ఆ జంటలకు శారీరకంగా, మానసికంగా ఎన్నో సమస్యలు వస్తాయి. సమాజ అభివృద్ధికి బాల్యవివాహాలను గూర్చి సమాజంలో తగు అవగాహన కలిగించి , జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు . తదనంతరం మండల విద్యాధికారి డాక్టర్ రామ్ధన్ అధ్యక్షతన ధర్మసాగర్ మండలంలోని వివిధ గ్రామాల నుండి విచ్చేసిన ఉపాధ్యాయులకు , సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ సభ్యులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యా విభాగం అత్యంత ప్రతిభావంతంగా నిర్వహిస్తున్న తెలంగాణ ఓపెన్ స్కూల్లో చేరుటకు పదవ తరగతి, ఇంటర్మీడియట్ కోర్సులు పూర్తి చేయుటకు అలానే, అండర్స్టాండింగ్ లైఫ్ లాంగ్ లర్నింగ్ ఆల్ ఇన్ సొసైటీ అనే కార్యక్రమంలో అక్షరాస్యులుగా చేర్చే ప్రక్రియలో భాగస్వాములు అయ్యేలా అనిల్, జేవియర్ లు విషయ నిపుణులుగా విద్యా కార్యాశాలను నిర్వహించారు.

## ప్రభుత్వం వెంటనే పి ఆర్ సి, నీ ప్రకటించాలి



**జులై 04 (సీ కే న్యూస్)చేగుంట:**

రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పి ఆర్ సి ని ప్రకటించాలి.

చేగుంట తపస్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రావుల వెంకటేష్ తంగేళ్లపల్లి కృష్ణమూర్తి మాట్లాడుతూ, ప్రభుత్వం వెంటనే పిఆర్సి ని ప్రకటించాలని, పెండింగ్లో ఉన్న ఉద్యోగుల బకాయిలను వెంటనే విడుదల చేయాలని, నగదు రైతా ఆరోగ్య పథకాన్ని అమలు చేయాలని, జీవో 317 బాధితులందరికీ న్యాయం చేయాలని కోరారు. చేగుంట మండలంలోని, రెడ్డిపల్లి, అనంతసాగర్, రుక్మాపూర్, ఇబ్రహీంపూర్, బోనాల, పులిమామిడి, కిష్టాపూర్, కొండాపూర్, వల్లభాపూర్, పొలంపల్లి, పాఠశాలల్లో తపస్ సభ్యత్వ నమోదు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో, తపస్ జిల్లా బాధ్యులు, మల్లారెడ్డి, దేశపతి కృష్ణమూర్తి, ప్రభాకర్, సుమతి, తిరుపతి,మండల బాధ్యులు మేముల శ్రీనివాస్, వనిత, మురళీకృష్ణ, నరసింహారెడ్డి, శ్రీలత, తదితరులు పాల్గొన్నారు.

# మహాసభ తీర్మానాలపై మిలిటెంట్ ఉద్యామాలు చేపడతాం.



- ప్రభుత్వ విద్యారంగ బలోపేతంకోసం పోరాటాల తీవ్రతను పెంచుతాం.
- బకాయి ఉపకారవేతనాలు చెల్లించకుండా ఇబ్బందులు పెడుతున్న ప్రభుత్వం.
- ఏఐఎస్ఎఫ్ జిల్లా నూతన అధ్యక్ష, కార్యదర్శులు షాహెద్, అజిత్.
- జిల్లా నూతన కమిటీని ప్రకటించిన సంఘం రాష్ట్ర నాయకులు ఫహీమ్.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూలై 04,**కొత్తగూడెం : పాల్వంచలో ఇటీవల జరిగిన భద్రాద్రి జిల్లా అఖిలభారత విద్యార్థి సమాఖ్య ( ఏఐఎస్ఎఫ్) నాలుగో మహాసభలో ఎన్నికైన నూతన ఆఫీస్ బేరర్లు, కౌన్సిల్ సభ్యులను శుక్రవారం శేషగిరిభవన్లో జరిగిన విలేకర్ల సమావేశంలో సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్ కె ఫహీమ్ ప్రకటించారు. అధ్యక్షుడిగా ఎస్ కే షాహిద్, కార్యదర్శిగా వర్క అజిత్, సంయుక్త కార్యదర్శిగా ఎం వినయ్, ఉపాధ్యక్షులుగా నాగేంద్ర బాబు, టి వినయ్, పవన్ కళ్యాణ్, సంజయ్, సహాయ కార్యదర్శులుగా గుండాల సృజన్, పవన్ సాయి, గుగులోత్ వంశి, బత్తుల సాయి, ఎన్ సాయికుమార్లతో పాటు మరో 36 మంది కౌన్సిల్, 18 మంది కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నట్లు ఫహీమ్ ప్రకటించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా నూతన అధ్యక్ష, కార్యదర్శులు షాహెద్, అజిత్ మాట్లాడుతూ బకాయి ఉపకార వేతనాలు చెల్లించకుండా రాష్ట్ర ప్రభుత్వం పేద విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తూ విద్యకు దూరంచేస్తోందని, ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలు విద్యార్థులను గెంటివేసే పరిస్థితులకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిందని విమర్శించారు. ప్రధానమైన ఉపకారవేతనాల సమస్యతోపాటు ఇతర తొమ్మిది అంశాలపై మహాసభ ఏకగ్రీవంగా తీర్మానించిందని, ఈ తీర్మానాల అమలు, సాధనకోసం జిల్లావ్యాపితంగా మిలిటెంట్ ఉద్యమాలు చేపడతామని స్పష్టం చేశారు. ప్రధానంగా భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ యాక్ట్ అమలు, సంక్షేమ హాస్టళ్లు, వసతిగృహాల్లో మౌలిక వసతులు, ప్రభుత్వ విద్య సంస్థల బలోపేతం, ఖాళీల భర్తీ, సొంత నూతన భవనాలు, ప్రైవేటు విశ్వవిద్యాలను అనుమతుల రద్దు, కేంద్రం తీసుకొచ్చిన నూతన విద్యావిధానం రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ విద్యార్థులను సమీకరించి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని తెలిపారు. ఏఐఎస్ఎఫ్ చేపట్టబోయే ఉద్యామాలు విద్యార్థులు సహకరించాలని కోరారు.

# కనబడుటలేదు



**చేగుంట జులై 4, సీ కే న్యూస్ :**చేగుంట మండల పరిధిలోని వళ్లు గ్రామానికి చెందిన మహమ్మద్ షౌకత్ 44 సంవత్సరములు ,నివాసము వల్లూరు గ్రామము, ప్రస్తుత నివాసము చేగుంట.నిన్న రాత్రి ఇంట్లో వారు అందరూ పడుకున్నాక, ఇంట్లో నుండి ఎవరికి, చెప్పకుండా, ఎటో వెళ్లిపోయినాడు, కుటుంబ సభ్యులు, చుట్టుప్రక్కల, బంధువుల దగ్గర ఎంత వెతికిన అతని ఆచూకీ దొరకలేదు అతని భార్య పుదీనా బేగం ఫిర్యాదు మేరకు అతడు చామన చాయ రంగు ఉండి కొల ముఖము కలడు, సుమారు 5.5 ఫీట్ల ఎత్తు కలడు అతని పై పసుపు రంగు షర్టు నీలం రంగు ప్యాంటు కలదు అని ఇట్టి విషయములో మహమ్మద్ రుబీనా బేగం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు చేగుంట ఎస్సై చైతన్య కుమార్ రెడ్డి తెలిపారు.

# రోగనిరోధక కవరేజీని 100% సాధించాలి

- డీ ఎం %డ% హెచ్ ఓ డాక్టర్ ఎస్. జయలక్ష్మి



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,( సాయి కౌశిక్),జూలై 04:**
జిల్లా వైద్య, ఆరోగ్య కార్యాలయం ఐ డి ఒ సి లో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డీ ఎం, హెచ్ ఓ డాక్టర్ ఎస్. జయలక్ష్మి అధ్యక్షతన జిల్లా వైద్య ఆరోగ్య కార్యాలయం లో జిల్లా పర్యవేక్షక సిబ్బంది సమావేశం జరిగింది. ఈ సమావేశంలో డాక్టర్ జయలక్ష్మి ఫ్రంట్లైన్ ఆరోగ్య కార్యకర్తల పనితీరు ప్రభావాన్ని బలోపేతం చేయడానికి అన్ని పర్యవేక్షక సిబ్బంది ప్రభావవంతమైన పర్యవేక్షణ యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. కొనసాగుతున్న ఆరోగ్య కార్యకలాపాలను సజావుగా అమలు చేయడానికి అన్ని సిబ్బంది తమ ప్రధాన కార్యాలయం లోనే ఉండాలని కూడా ఆమె ఆదేశించారు.డాక్టర్ జయలక్ష్మి ప్రస్తుతం నాన్-కమ్యూనికబుల్ వ్యాధులు ఎన్ సి డి లు సికిల్ సెల్ అనీమియా కోసం కమ్యూనిటీ స్క్రీనింగ్పై దృష్టి సారించి, అన్ని శిశువులకు యాంటెనటల్ కేసుల ఏ ఎన్ సి నమోదు రోగనిరోధక కవరేజీని 100% సాధించాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. ఈ సమావేశం లో ప్రోగ్రామ్ ఆఫీసర్లు డాక్టర్ స్పందన డాక్టర్ పుల్లా రెడ్డి, అలాగే సి హెచ్ ఓ నాగపుష్పం, బి. సోమ్లా నాయక్ అన్ని జిల్లా స్థాయి పర్యవేక్షకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలలో మౌలిక వసతులను మెరుగుపరచాలి.



పి డి ఎస్ యు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యవర్గం.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్)జూలై 04,**ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో డీఈవో ఎం.వెంకటేశ్వర చారికి ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులను మెరుగుపరచాలని వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి జె.గణేష్ మాట్లాడుతూ పాఠశాలలు ప్రారంభమైనప్పటికీ మౌలిక వసతులు కల్పించడంలో ప్రభుత్వం జిల్లా యంత్రాంగం అశ్రద్ధ వహించిందని తెలిపారు ముఖ్యంగా పాఠశాలలలో తాగునీటి సమస్య మరియు మరుగుదొడ్ల సమస్య తీవ్రంగా ఉందని మరుగుదొడ్లు శుభ్రపరచడానికి కార్మికులు లేక మరుగుదొడ్లు నిరుపయోగంగా మారి విద్యార్థులు ముఖ్యంగా మహిళా విద్యార్థులు అనేక ఇబ్బందులు గురవుతున్నారని వారు తెలిపారు శాశ్వత త్రాగునీటి సౌకర్యం లేక విద్యార్థులు అనారోగ్యానికి గురవుతున్నారని వారు విచారం వ్యక్తం చేశారు పాఠశాలల్లో విద్యార్థులు ఆడుకోవడానికి ఆట వస్తువులు లేక విద్యార్థులు శారీరకంగా మరియు మానసికంగా ఎదగలేక పోతున్నారని వారు ఈ సందర్భంగా గుర్తు చేశారు. తక్షణం జిల్లా అధికార యంత్రాంగం ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు మెరుగుపరచడానికి చర్యలు చేపట్టాలని వారి సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు డి అరుణ్. జె.చంటి. బి.ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# పోక్సో కేసులో 20 ఏళ్ల జైలు, 50 వేలు జరిమానా

**సి కె న్యూస్ ప్రతినిధి:**
బాలికపై లైంగిక దాడి కేసు (పోక్సో)లో మామిడి పాపారావు 30 సం,, 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, రూ.50 వేలు జరిమానా విధిస్తూ ఎఫ్ టి సి-%××% ఖమ్మం, వ న్యాయమూర్తి కె. ఉమాదేవి శుక్రవారం తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం.. సత్తుపల్లి మండలానికి చెందిన 7 ఏళ్ల బాలిక 2023 ఆగస్టు 13 న ఇంటి బయట అడుకుంటున్న చిన్నారిపై సత్తుపల్లిమండలం, కొత్తూరు గ్రామానికి చెందిన మామిడి పాపారావు బాధిత బాలికపై లైంగిక దాడికి పాల్పడటంతో అమె ఏడుస్తూ తీవ్ర భయాందోళనకు గురై ఇంటికి వచ్చి తల్లిదండ్రులకు జరిగిన విషయాన్నిచెప్పడంతో 2023 ఆగస్టు 13న స్థానిక సత్తుపల్లి పోలీస్ స్టేషన్ లో బాలికతల్లిదండ్రులు ఫిర్యాదు చేశారు. పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి కోర్టులో అభియోగపత్రం దాఖలు చేశారు. కేసు పూర్వాప రాలు, సాక్ష్యాధారాలు, వైద్య నివేదికను పరిశీలించిన న్యాయ మూర్తి నిందితులపై మోపిన నేరం రుజువు కావడంతో తీర్పు చెప్పారు.
ప్రాసిక్యూషన్ తరపున అదనపు ప్రాసిక్యూటర్ మహ్మద్ ఐ ఆర్ ఎస్ ఏ డి వాదించారు.
విచారణ అధికారులు. అప్పటి ఏసీపీ రామానుజం, ప్రస్తుత ఏసీపీ రఘు, ఇన్స్పెక్టర్, భరోసా లీగల్ ఆఫీసర్ ఎం.ఉమా రాణి,కోర్టు కానిస్టేబుల్ యం.రవి కుమార్ , కోర్టు లైజనింగ్ ఆఫీసర్, శ్రీకాంత్ ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అభినందించారు.

# టి ఎల్ యు డి పద్ధతిలో నాణ్యమైన బయోచార్ తయారీ.



కలెక్టర్ జితేష్ వి పాటిల్.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూలై 04,**జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ప్రత్యేకంగా ప్రయోగాత్మకంగా ఏర్పాటు చేసిన బయోచార్ యూనిట్ ద్వారా సుజాతనగర్ మండలంలోని మేకలగడ్డ గ్రామంలో బయోచార్ తయారీ ప్రక్రియను పరిశీలించారు. ఈ ప్రయత్నంలో 30 కిలోల వేస్ట్ కట్టేముక్కలను చిన్న చిన్న ముక్కలుగా చేసి మండించడం ద్వారా 10 కిలోల నాణ్యమైన బయోచార్ తయారు చేయగలిగారు.
కలెక్టర్ మాట్లాడుతూ, ఇలా తయారైన బయోచార్ ను ఆవుపంచకం (ఆవుపేడ మొదలైనవి)తో కలిపి కొన్ని రోజులు నిల్వ ఉంచి ఆరబెట్టి, పొడిగా చేసి పంటలకు ఎరువుగా ఉపయోగించాలని సూచించారు. డివిజన్లోని రైతువేదికల ద్వారా బయోచార్ తయారీ విధానం గురించి రైతులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు.
గ్రామాల్లో విరివిగా లభించే సర్కారు తుమ్మ చెట్టు కొమ్మలు, రహదారులు మరియు కరెంట్ తీగలకు అడ్డంగా ఉన్న కొమ్మలను ఉపయోగించి తక్కువ ఆక్సిజన్లో టి ఎల్ యు డి ( టాప్ లిట్ అప్ డ్రాఫ్ట్ ) పద్ధతిలో బయోచారు తయారు చేయాలని సూచించారు. అలాగే, స్వయం సహాయక సంఘాలు బయోచార్ తయారు చేసి, విక్రయించడం ద్వారా లాభం పొందాలని తెలిపారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, బయోచార్ తయారీ సమయంలో ఉత్పన్నమయ్యే వేడిని ఎలా ఉపయోగించుకోవచ్చో, బయోచార్ తయారీ విధానాన్ని మరింత తక్కువ ఖర్చుతో, సులభతరంగా రైతులు ఉపయోగించుకునేలా రూపొందించడానికి వివిధ పద్ధతులను పరిశీలిస్తున్నట్లు తెలిపారు.
ఈ కార్యక్రమంలో పిడిఆర్డిఏ వీడి, ఎంపీడీవో , సుజాతనగర్ తహసీల్దార్ ఈసి రాజు, ఏడిఏ (టెక్నికల్), వ్యవసాయ అధికారి, వ్యవసాయ విస్తరణ అధికారి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ వేగు చుక్క దొడ్డి కొమురయ్య కురుమ..

**బహుజన్ సమాజ్ పార్టీ తుర్కయంజాల్ మున్సిపాలిటీ అధ్యక్షులు పట్నం రమేష్ కురుమ..**

**సీకే న్యూస్:**బహుజన్ సమాజ్ పార్టీ తుర్కయంజాల్ మున్సిపాలిటీకమిటీ ఉపాధ్యక్షులు లపంగి రాజు అధ్యక్షతన తుర్కయాంజాల్ అంబేద్కర్ చౌరస్తా లో ఏర్పాటు చేసిన దొడ్డి కొమురయ్య వర్ధంతి కార్యక్రమంలో అద్యక్షులు పట్నం రమేష్ కురుమ ముఖ్యఅతిథిగా పాల్గొని దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గడీల పాలనపై గర్జించి రజాకార్ల వెన్నులో వణుకు పుట్టించిన బహుజన వీరుడు, తెలంగాణ పోరాటంలో తొలి సమిధ, నిజాం పై అలుపెరగని పోరాటం చేసిన వీర యోధుడు దొడ్డి కొమురయ్య అని కొమురయ్య ని ఆదర్శంగా తీసుకొని బహుజన రాజ్యాధికారం వైపు అడుగులు వేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మల్లెల రఘు, మాజీ కార్యదర్శి జంతుక సైదులు, కోహెడ సెక్టార్ అద్యక్షులు శీలం అంగద్ కుమార్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ప్రగతికి ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు దోవాదపడాలి.

టి. రమ, మండల విద్యాశాఖ అధికారి భద్రాచలం.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూలై 04,**
భద్రాచలం పట్టణంలో గల మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల, జగదీష్ కాలనీ పాఠశాలను మండల విద్యాశాఖ అధికారి సందర్శించారు. పాఠశాల తరగతులను ఉపాధ్యాయుల బోధనను గమనించడం జరిగింది. తరగతుల పరిశీలన అనంతరం ఉపాధ్యాయుల సమావేశంలో మాట్లాడుతూ పాఠశాల పనితీరు సంతృప్తికరంగా ఉందని సామర్థ్యాల సాధనలో వెనుకబడిన పిల్లల మీద ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు సమిష్టిగా కృషిచేసి విద్యార్థుల ప్రగతికి బాటలు వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజా శ్రీనివాస్ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# 09న సార్వత్రిక సమ్మెకు సహకరించండి.

- ప్రభుత్వరంగ సంస్థలను తాకట్టుపెట్టే కేంద్రం చర్యలను ప్రతిఘటిద్దాం.
- కార్మికచట్టాల పరిరక్షణకోసం సమ్మెను జయప్రదం చేయండి.
- కార్మికసంఘాల జిల్లా నేతలు.
- పెడరేషన్లు, అసోసియేషన్ల ఆధ్వర్యంలో కొత్తగూడెంలో ర్యాలీ.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూలై 04,**కొత్తగూడెం : ప్రభుత్వ రంగ సంస్థలు, జాతీయ సహజ వనరుల రక్షణ, కార్మిక చట్టాల పరిరక్షణకోసం జూలై 9న జరిగే సార్వత్రిక సమ్మెకు అన్నివర్గాల ప్రజలు సహకరించాలని కార్మిక సంఘాల నేతలు పిలుపునిచ్చారు. సమ్మెను జయప్రదం చేయాలనీ కోరుతూ కేంద్ర, రాష్ట్ర కార్మిక సంఘాలు, ఫెడరేషన్ల, అసోసియేషన్ల పిలుపుమేరకు శుక్రవారం కొత్తగూడెం పట్టణంలోని ప్రధాన సెంటర్ల మీదుగా బైక్ ర్యాలీ నిర్వహించారు. లక్ష్మీదేవిపల్లి మండలంలోని పాలకేంద్రం నుంచి ప్రారంభమైన ర్యాలీ ఎంజి రోడ్డు, పెద్దబజార్, బస్టాండ్, పోస్టాఫీసు మీదుగా బైపాస్ రోడ్డువరకు చేరింది. ర్యాలీ ప్రారంభ, ముగింపు సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కంచర్ల జమలయ్య, సిఐటియు జిల్లా నాయకులూ ఏజె రమేష్, ఐఎన్టియుసి జిల్లా నాయకులు జలీల్, ఐఎఫ్టియు, టియుఎల్ఈ జిల్లా నాయకులు సంజీవ్ ఏడుకొండలు మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్మిక, ప్రజా వ్యతిరేక పాలన సాగిస్తోందని, జాతీయ సంపదను, ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా స్వదేశీ, విదేశీ కార్పొరేట్లకు అమ్మేస్తుందని ఆరోపించారు. డీజిల్, పెట్రోల్, వంట గ్యాస్, నిత్యావసరాల ధరలను పెంచి పేద, మధ్యతరగతివర్గాలపై పెనుభారం మోపుతోందని విమర్శించారు. కార్మిక చట్టాలను సవరించి శ్రామికుల శ్రమను యాజమాన్యాలు దోచుకునే విధంగా కేంద్రం కుట్రలు చేస్తుందన్నారు. ఈ పరిస్థితిలో జరుగుతున్న సమ్మెను విజయవంతం చేయడం ద్వారా కేంద్రానికి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు వంగ వెంకట్, ఎస్ వి రమణమూర్తి, గెడ్డాడు నగేష్, బండారు మల్లయ్య, భూక్యా శ్రీనివాస్, సిఐటియు నాయకులు భూక్యా రమేష్, బాలకృష్ణ, బాలరాజు, ఐఎన్టియుసి నాయకులు నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

# స్వామి వివేకానంద వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు

- ఎన్.బి.ఎం.ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో నాయకుల సందేశం



**సీకే న్యూస్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ రంజిత్ :**ఈరోజు స్వామి వివేకానంద గారి వర్ధంతి సందర్భంగా నేషనల్ బంజారా మిషన్ ఇండియా (ఎన్.బి.ఎం.ఐ) స్థానిక కార్యాలయంలో ఘనంగా నివాళుల కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఎన్.బి.ఎం.ఐ అధ్యక్షులు రవి రాజ్ రాథోడ్ ముఖ్య అతిథిగా హాజరై, స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి, ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా రవి రాజ్ రాథోడ్ మాట్లాడుతూ “స్వామి వివేకానంద గారి ఆలోచనలు, ఉపన్యాసాలు యువతను ప్రేరేపించే శక్తి కలిగి ఉన్నాయి. ఆయన జీవిత విశేషాలను తెలుసుకోవడం ద్వారా నేటి యువత సేవా దృక్పథంతో సమాజంలో మార్పు తీసుకురావచ్చు. మన యువత ఆయన చూపిన ధార్మికత, సేవా మార్గంలో నడవాల్సిన అవసరం ఉంది” అని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మురళి నాయక్ మాట్లాడుతూ “స్వామి వివేకానంద గారు కేవలం దేహధారి కాదు, ఆధ్యాత్మిక చైతన్యాన్ని జనాల్లో రగిలించిన మహానుభావులు. యువతకు ఉత్తమ మార్గదర్శకులు. ఆయన సందేశాలను అనుసరించడం ద్వారా దేశాన్ని సమృద్ధిగా తీర్చిదిద్దవచ్చు” అని చెప్పారు. అలాగే, నేటి విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో ఎదగాలంటే, స్వామీజీ చూపిన విధానంలో తమను తాము అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఉందని ఆయన హితవు పలికారు.కార్యక్రమంలో జరుపలా హరి హరి నాయక్, రమేష్, మరియు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

# కొత్తగూడెం మండల స్థాయి విత్తనాల సేకరణలో రామవరం హై స్కూల్, కూలీ లైన్ హై స్కూల్.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూలై 04, విద్యార్థుల్లో పర్యావరణం–పచ్చదనం, చెట్ల ప్రాముఖ్యత పట్ల అవగాహన పెంచే క్రమంలో భద్రాద్రి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ వినూత్నంగా విత్తనాల సేకరణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ మేరకు కొత్తగూడెం మండలంలో రామవరం స్కూల్ కాంప్లెక్స్ పరిధిలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల రామవరం, కూలీలైన్ స్కూల్ కాంప్లెక్స్ పరిధిలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల కూలీలైన్ ప్రథమ స్థానంలో నిలిచాయి. ఆపై మండల స్థాయిలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల రామవరం ప్రథమ స్థానంలో, కూలీలైన పాఠశాల ద్వితీయ స్థానంలో ఉన్నాయి. కాంప్లెక్స్ స్థాయి విజేతలకు ?1000 మండల స్థాయి విజేతలకు ?5000 ప్రోత్సాహకంగా కలెక్టర్ ప్రకటించారు. జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం సాధించే వారికి 50 వేలు ప్రోత్సహంగా కలెక్టర్ ఇవ్వనున్నారు. చెట్ల పెంపకం–వాటి ప్రాముఖ్యత గూర్చి ఈ వినూత్న కార్యక్రమాన్ని విద్యార్థుల్లో అవగాహన కలిగించేలా జిల్లా కలెక్టర్ వినూత్న%శీ%గా శ్రీకారం చుట్టారు. 80 రకాలు సుమారుగా 70 %ఖన్ర% లా విత్తనాలను విద్యార్థులు సేకరించారు. కొత్తగూడెం మండల స్థాయి ఎంపికలో నిర్ణేతలుగా ఆనందఖని ఉన్నత పాఠశాల సీనియర్ సిబ్బంది, కూలీ లైన్ స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం లాలు, కొత్తగూడెం ఎంఈఓ డాక్టర్ ప్రభుదయాల్, సిఆర్పిలు మరియు ఎమ్ఆర్పిలు పాల్గొన్నారు.

# ఐటిడిఏ పిఓ కు ఫిర్యాదు చేసిన ఆటో జేఏసీ యూనియన్.

- తమకు న్యాయం చేయాలంటూ వినతి పత్రం.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్), జులై 04,తమకు న్యాయం చేయాలంటూ ఆటో యూనియన్ జేఏసీ సభ్యులు శుక్రవారంఐటిడిఏ పిఓ బి.రాహుల్ కి వినతి పత్రం సమర్పించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల కాలేజీ గ్రౌండ్ వద్ద ఎన్నో సంవత్సరాలుగా ఆటో కార్మికులందరూ యూనియన్ గా ఏర్పడి అడ్డా ఏర్పాటు చేసుకొని కూనవరం , చింతూరు మండలాల కు ఆటోలు నడుపుకుంటూ జీవనాన్ని కొనసాగిస్తున్నామని వారు తెలిపారు. ఇటీవల ప్రభుత్వం ఉచిత మరుగుదొడ్లను ఏర్పాటు చేయగా అక్కడ ఉంటున్న ఒక బడ వ్యాపారి కుటుంబ సభ్యులు, మహిళలు ఆటో అడ్డ స్థలాన్ని ఆక్రమించి బెదిరింపులకు పాల్పడుతున్నారని తెలిపారు. ఈ విషయంపై ఇప్పటికే గ్రామ పంచాయతీ కార్యదర్శికి, పట్టణ పోలీసులకే ఫిర్యాదు చేశారు. ఎన్నో వందల కుటుంబాలు జీవనాధారమైన మా కడుపు కొట్టకుండా, ఆటో కార్మికులమైన మాకు న్యాయం చేయాలని వినతి పత్రం ద్వారా ఐటీడీ పీఓను భద్రాచలం జేఏసీ ఆటో యూనియన్ కోరారు...

# గ్రామ అధ్యక్షులు ల ఆత్మీయ సమ్మేళనానికి తరలి వెలిన కాంగ్రెస్ నాయకులు





జూలై 04 (సి కే న్యూస్) చేగుంట :చేగుంట మండలం లో ఉన్న వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆత్మీయ సమ్మేళనానికి మండలం లోని ప్రతి గ్రామం నుంచి మండల అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున హైదరాబాదుకు తరలి వెళ్లారు. ఈ సభకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, హాజరవుతున్నందున మండలం లో ఉన్న ప్రతి గ్రామం నుండి పెద్ద ఎత్తున నాయకులు తరలి వెళ్లారు. రానున్న సంస్థ గత ఎన్నికలపై, ఈ సమావేశంలో దిశా, నిర్దేశం చేస్తారణి అభిప్రాయంతో నాయకులు తరలి వెళ్లారు. ఈ సమావేశనికి మండల అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్, ఉపాధ్యక్షులు మసాయి పెట్ శ్రీనివాస్, మండల్ జనరల్ సెక్రటరీ కొండి శ్రీనివాస్, చౌదరి శ్రీనివాస్, స్టాలిన్ నర్సిములు,యూవ నాయకులు సంద్రుగుశ్రీకాంత్, అయిత పరంజ్యోతి, బాలిరెడ్డి, ఆగామయ్యా, గ్రామస్థాయి అధ్యక్షులు,మాజీ ఎంపిటిసిలు, మాజీ సర్పంచ్ లు, తదితరులు తరలి వెళ్లారు.

# వ్యాపార విస్తరణ చర్యల్లో సింగరేణి అగ్రభాగంలో నిలవాలి.

- కీలక ఖనిజాలు, రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ ఉత్పత్తికి ఎన్.ఎఫ్.టి.డి.సి తో సింగరేణి ఒప్పందం.
- సందర్భంగా కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి పిలుపు.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జులై 04:ఇప్పటివరకు బొగ్గు, థర్మల్, సోలార్ విద్యుత్ రంగాల లో రాణిస్తున్న సింగరేణి సంస్థ రాబోయే కాలంలో తన వ్యాపార విస్తరణ చర్యలను కీలక ఖనిజాలు, అరుదైన భూ మూలకాల (రేర్ ఎర్త్ ఎలిమెంట్స్) ఉత్పత్తి రంగంలోనూ చేపట్టి దేశంలో అగ్రగామిగా నిలవాలని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు.

హైదరాబాద్ లో కేంద్ర బొగ్గు గనుల శాఖకు చెందిన ప్రముఖ పరిశోధన విస్తరణ సంస్థ నాన్ ఫెర్రస్ మెటీరియల్స్ టెక్నాలజీ డెవలప్ మెంట్ సెంటర్ (ఎన్.ఎఫ్.టి.డి.సి) తో కీలక ఖనిజాలు మరియు అరుదైన భూ మూలకాల పరిశోధన మరియు ఉత్పత్తిపై సింగరేణి కాలరీస్ కంపెనీతో ప్రాథమిక అవగాహన ఒప్పందం కుదుర్చుకున్న సందర్భంగా ఆయన మాట్లాడారు. మారుతున్న దేశ అవసరాల రీత్యా కీలక ఖనిజ రంగంలోకి ప్రభుత్వ రంగ సంస్థలు ప్రవేశించాల్సిన అవసరం ఉందని, కీలక ఖనిజాల ఉత్పత్తిలో దేశం స్వయం సమృద్ధి సాధించేందుకు సహకరించాలన్నారు.

సింగరేణి సంస్థ లో గల కొన్ని ఓపెన్ కాస్ట్ గనుల లోను, సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం నుండి వెలువడుతున్న ఫ్లై యాష్, బాటమ్ యాష్ లోనూ, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో గల కొన్ని గుట్టల్లో రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ ఉన్నట్లు కనుగొనడం జరిగిందని, దీనిపై మరింత విస్తృత పరిశీలన జరిపి ఈ మూలకాలను వెలికి తీసే ప్రక్రియ కోసం ఈ ఒప్పందం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు.

సీఎండీ శ్రీ ఎన్. బలరామ్ మాట్లాడుతూ రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల సూచన మేరకు ఇప్పటికే కీలక ఖనిజ రంగంలోకి సింగరేణి సంస్థ ప్రవేశించడానికి నిర్ణయించిందని, కన్సల్టెన్సీ ఏజెన్సీలను కూడా నియమించుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న కేంద్ర గనుల శాఖ జాయింట్ సెక్రెటరీ వివేక్ కుమార్ బాజ్ పేయి మాట్లాడుతూ ఖనిజ్ విదేశ్ ఇండియా లిమిటెడ్ ద్వారా సింగరేణి విదేశీ విస్తరణకు సంపూర్ణ సహకారం అందిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో ఇంకా సింగరేణి డైరెక్టర్లు వెంకటేశ్వర్లు (పి,పి), గౌతమ్ పొట్రు (పర్సనల్), ఈడీ కోల్ మూమెంట్ ఎస్.డి.ఎం. సుభాని, ఎన్.ఎఫ్.టి.డి.సి ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# పర్యావరణానికి, ప్రజలకు మేలు కలిగేలా సింగరేణి మైనింగ్.



- భూగర్భ జలాల పెంపుదలకు 'నీటి బిందువు -జలసింధువు'.
- ఓసీ గనుల సమీప భూములకు సాగునీరు సరఫరా
- మూతపడిన గనుల భవంతులలో స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్లు.
- భూగర్భజలాలను పెంచుతున్న భారీ ఓసీ గనుల నీటి సంపులు.
- ప్రతీ సమీప గ్రామంలో మెడికల్ క్యాంపులు, ఉపాధి హామీ పథకాలు.
- పకడ్బందీగా గనుల మూసివేత పథకాల అమలు
- అంతర్జాతీయ మైనింగ్ సదస్సులో సింగరేణి చర్యల ను వివరించిన సీఎండీ ఎన్. బలరామ్.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జులై 04,సింగరేణి సంస్థ తన బొగ్గు తవ్వకాలను పర్యావరణాని కి నష్టం కలగకుండా, సమీప ప్రజలకు ప్రయోజనకరంగా ఉండే విధంగా నిర్వహిస్తోందని, సంస్థ అభివృద్ధితో పాటు స్థానిక ప్రజల, సమీప ప్రాంతాల అభివృద్ధికి కూడా పెద్దపీట వేస్తోందని సింగరేణి సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ ఎన్. బలరామ్ తెలిపారు.

శుక్రవారం హైదరాబాద్ లో వరల్డ్ మైనింగ్ కాంగ్రెస్ వారి ఆధ్వర్యంలో ఉత్తమ మైన్ క్లోజర్ పద్ధతుల ద్వారా పర్యావరణహిత, బాధ్యతాయుత మైనింగ్ అనే అంశంపై జరిగిన అంతర్జాతీయ సదస్సులో ఆయన సింగరేణి తరఫున పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సంస్థ అవలంబిస్తున్న విధానాలను వివరించారు. సింగరేణి సంస్థ పర్యావరణకు హాని కల్పించని సర్ఫేస్ మైనర్,

ఇన్ పిట్ క్రషర్, డ్రాగ్ లైన్, కంటిన్యూయస్ మైనర్, లాంగ్ వాల్ వంటి మైనింగ్ టెక్నాలజీలని వినియోగిస్తుందని, నిబంధనల ప్రకారం మొక్కలు నాటుతూ వనాలుగా పెంచుతోందన్నారు ఇప్పటికే 7 కోట్ల 76 లక్షల మొక్కలను నాటడం జరిగింది అన్నారు.

బొగ్గు గనుల ప్రారంభం నుండి మూసివేత వరకు, ఆ తదుపరి కూడా మైన్ క్లోజర్ ప్లాన్ లను నిబంధనల ప్రకారం తు.చ తప్పకుండా అమలు జరుపుతున్నామని, యథాస్థితి పర్యావరణ పరిస్థితులకు, సమీప గ్రామాల అభివృద్ధికి, ఉపాధి అవకాశాలకు ప్రత్యేక చొరవ చూపిస్తుందన్నారు.

సింగరేణి ఓపెన్ కాస్ట్ నుంచి వచ్చే సుమారు 1,205 లక్షల కిలో లీటర్ల నీటిలో కంపెనీ అవసరాలు పోగా మిగిలిన 820 లక్షల కిలో లీటర్ల నీటిని స్థానిక ప్రజల అవసరాల కోసం వినియోగించడం జరుగుతుందని, వీటిలో 465 లక్షల కిలో లీటర్ల నీటిని సమీపంలోని చెరువులు, కుంటలలోకి పంపించడం జరుగుతుందని మిగిలిన 330 లక్షల కిలో లీటర్ల నీటితో స్థానికులు తమ పంట పొలాలను సాగు చేస్తున్నారని తెలిపారు. మొత్తం మీద సింగరేణి సంస్థ అందించే నీటితో 13,625 ఎకరాలలో సేద్యం జరుగుతుందన్నారు.

అలాగే భూగర్భ జలాల పెంపుదల కోసం నీటి బిందువు–జల సింధువు అనే కార్యక్రమాన్ని చేపట్టి 62 కొత్త చెరువులను నిర్మించడం జరిగిందని, 45 పాత చెరువుల్లో పూడిక తొలగింపు చేపట్టామన్నారు. పాత గనులకు సంబంధించిన భవనాలలో స్థానిక నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాల కోసం స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్ లను ప్రారంభించడం జరిగిందన్నారు. మూసివేసిన ఓపెన్ కాస్ట్ గనుల నీటి సంపులలో నీటి నిల్వను కొనసాగించడం ద్వారా సమీప ప్రాంతాలలో భూగర్భ జలాల పెంపుదల సాధ్యమైందన్నారు. సమీప గ్రామాల నిరుద్యోగ యువతకు, మహిళలకు అనేక రకాల ఉపాధి అవకాశ శిక్షణలు ఉచితంగా అందించడం జరుగుతుందని, అలాగే ప్రతీ నెల సమీప గ్రామాల్లో ఉచిత మొబైల్ మెడికల్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు.

సింగరేణిలోని ఖాళీ ప్రదేశాల్లో ఇప్పటికే 245.5 మెగావాట్ల సామర్థ్యం గల సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేశామని, రెండవ దశ ప్లాంట్లు పూర్తయిన తర్వాత సింగరేణి సంస్థ నెట్ జీరో కార్బన్ ఎమిషన్ కంపెనీగా గుర్తింపు పొందనున్నదని పేర్కొన్నారు. ఓపెన్ కాస్ట్ గనుల ఓవర్ బర్డెన్ డంప్ ల మీద కూడా సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. గనులకు సమీపంలోని గ్రామాలలో వ్యవసాయ అభివృద్ధి కోసం 20 వ్యవసాయ చెరువుల్లో పూడిక తొలగించడం జరిగిందని, సింగరేణి చేపట్టే భారీ ప్లాంటేషన్ పనులు మరియు ఇతర ఔట్ సోర్సింగ్ పనుల్లో స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు. మొత్తం మీద సింగరేణి సంస్థ పర్యావరణానికి కట్టుబడి, స్థానిక ప్రజల సంక్షేమం, అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని అనేక కార్యక్రమాలను చేపట్టిందని వీటిని ఇకపై కూడా కొనసాగించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా బెల్లంపల్లి ఏరియాలోని డోర్లి– 1 ఓపెన్ కాస్ట్ మూసివేసిన తర్వాత చేపట్టిన పర్యావరణ చర్యలపై ఒక లఘు డాక్యుమెంటరీ చిత్రాన్ని కూడా ప్రదర్శించారు.

సింగరేణితో పాటు కోల్ ఇండియా నైవేలి లిగ్నైట్ కార్పొరేషన్ ఇండియా లిమిటెడ్ వారు , టాటా స్టీల్ కంపెనీ, వేదాంత, హిందాల్కో, ఎన్ఎండిసి వంటి ఇతర సంస్థలు, కొన్ని విదేశీ సంస్థలు తాము చేపడుతున్న మైన్ క్లోజర్ ప్లాన్ లపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.

ఈ సదస్సులో ఛైర్మన్ తో పాటు సింగరేణి తరఫున డైరెక్టర్ (ఈ అండ్ ఎం) డి. సత్యనారాయణ రావు, డైరెక్టర్ ( ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్ ) కె. వెంకటేశ్వర్లు, డైరెక్టర్ (పా) గౌతమ్ పొట్రు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూమెంట్ ఎస్.డి.ఎం సుభాని తదితరులు పాల్గొన్నారు.

# అండర్ గ్రౌండ్ డ్రైనేజీ రోడ్డు సమస్యకు 15 రోజుల్లో పరిష్కారం మంత్రి ఈటల రాజేందర్





( మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా సి కే న్యూస్ మేడ్చల్–మల్కాజ్గిరి జిల్లా కాప్రా మండల్ జవహర్నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 28వ డివిజన్లో ఉన్న శ్రీ లక్ష్మీనరసింహ కాలని లో పర్యటించిన మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బిజెపి పార్టీ ఎంపీ ఈటల రాజేందర్. పర్యటనలో భాగంగా కాలనీలో ఉన్న సమస్యలు అయినటువంటి అండర్గ్రౌండ్ డ్రైనేజీ, రోడ్డు సమస్య, మరియు వీధిలైట్ల లేమి వంటి ప్రధాన సమస్యలపై ఆయన దృష్టి సారించారు.కాలనీలోని ప్రధాన సమస్యలైన అండర్గ్రౌండ్ డ్రైనేజీ మరియు రోడ్డు సమస్యలను 15 రోజులలో తనే దగ్గరుండి పరిష్కరిస్తానని ఈటెల రాజేందర్ హామీ ఇచ్చారు. ఈ హామీతో కాలనీవాసుల్లో కొంత ఊరట లభించింది.వీధిలైట్లు లేకపోవడం వల్ల ఎదుర్కొంటున్న ఇబ్బందులను కాలనీ మహిళలు బీజేపీ ఎంపీ దృష్టికి తీసుకెళ్లారు. అండర్గ్రౌండ్ డ్రైనేజీ పైప్లైన్ పక్కనుంచి నడవడం చాలా కష్టంగా ఉందని, వర్షాకాలంలో వర్షాలు పడుతుండటంతో ఇంటికి వెళ్లడం ప్రమాదకరంగా మారిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వీధిలైట్లు లేకపోవడం వల్ల కాలనీలు గంజాయి బ్యాచ్లకు అడ్డాలుగా మారుతున్నాయని కూడా వారు తెలిపారు. మహిళల ఆవేదనను విన్న ఈటెల రాజేందర్, వారి సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, కాలనీ అధ్యక్షుడు కేకే చారి, ఉపాధ్యక్షుడు ముక్కరా రవి, జనరల్ సెక్రెటరీ ఆర్ సి శ్రీకాంత్, కోశాధికారి కొంద్రాతి నరేష్ లతోపాటు కాలనీవాసులు పాల్గొన్నారు.

# ఈవిఎం గోడౌన్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, జూలై, 04:జిల్లా కలెక్టరేట్ ఆవరణలోని ఈ.వి.ఎం. గోడౌన్ ను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి శుక్రవారం తనిఖీ చేశారు.

నెలవారి తనిఖీల్లో భాగంగా ఈ.వి.ఎం. గోడౌన్ ను తనిఖీ చేసి, గోడౌన్ రూం సీల్ ను పరిశీలించి, తనిఖీ రిజిస్టర్ లో జిల్లా కలెక్టర్ సంతకం చేశారు

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భద్రతా సిబ్బంది షిఫ్టుల వారీగా చేస్తున్న డ్యూటీలో ఖచ్చితంగా సమయపాలన పాటించాలని, భద్రతా సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.

జిల్లా కలెక్టర్ వెంట కలెక్టరేట్ ఏవో కే. శ్రీనివాసరావు, ఎన్నికల డిటి అన్సారీ, సంబంధిత అధికారులు, తదితరులు ఉన్నారు.

## కొణిజేటి రోశయ్య 92వ జయంతి వేడుకలు..




**సంగారెడ్డి జిల్లా, బ్యూరో చీఫ్, సి కే న్యూస్:** జిల్లా పోలీసు కార్యాలయంలో కొణిజేటి రోశయ్య గారి 92వ జయంతి వేడుకలు జరుపుకున్నారు.
తేది: 04.07.2025 నాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య 92వ జయంతిని పురస్కరించుకుని జిల్లా పోలీస్ కార్యాలయంలో అదనపు ఎస్పీ ఎ. సంజీవరావ్ రోశయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ.. కొణిజేటి రోశయ్య భారత రాజకీయ వేత్త, ఈయన 1933లో గుంటూరు జిల్లా, తెనాలి మండలం, వేమూరు గ్రామంలో జన్మించారు. ఆయనకు చిన్నప్పటినుండే రాజకీయ లక్షణాలుండి విద్యార్థి నాయకునిగా ఎదిగాడు. 2009-2010, 2-సంవత్సరాల పాటు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు ముఖ్యమంత్రిగా, అదేవిధంగా 2011 - 2016 వరకు తమిళనాడు గవర్నర్‌గా, అనంతరం రెండు నెలల పాటు కర్ణాటక గవర్నర్‌గా (అదనపు బాధ్యత) పదవి భాద్యతలు చేపట్టారు. ఆయన గతంలో అనేకసార్లు భారత జాతీయ కాంగ్రెస్ నుండి ఎంఎల్సి, యంఎల్ఏ, యంపి గా ఎన్నికయ్యారు. ఆయన రాజకీయ జీవితంలో అనేక మంత్రి పదవులను నిర్వహించారు అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటివ్ అధికారి ఇ కళ్యాణి, డీసీఆర్బీ ఇన్స్పెక్టర్ రమేష్, ఆర్.ఐ. డానియేల్, యస్.బి. ఎస్ఐ యాదవ రెడ్డి, మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రానికి కొణిజేటి రోశయ్య గొప్ప సేవలు అందించారు.బయ్యారం తహశీల్దార్ నాగరాజు



**మహబూబాబాద్ జిల్లా బయ్యారం సి కే న్యూస్**రాష్ట్ర ముఖ్యమంత్రి గా, గవర్నర్ గా,ప్రజా ప్రతినిధిగా కొణిజేటి రోశయ్య గొప్ప సేవలు అందించారని బయ్యారం మండల తహశీల్దార్ నాగరాజు అన్నారు.మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య జయంతిని పురస్కరించుకుని శుక్రవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ నాగరాజు పాల్గొని రోశయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.
ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ కొణిజేటి రోశయ్య రాష్ట్ర ముఖ్యమంత్రిగా, ఇతర రాష్ట్రాలకు గవర్నర్ గా విశిష్టమైన సేవలు అందించారని తెలిపారు. రోశయ్య రాజకీయ జీవితమంతా ప్రజల సంక్షేమం, నిస్వార్థ సేవకే అంకితమైందని ఆయన సేవలను గుర్తు చేశారు. ఆచరణలో సాధారణత, పరిపాలనలో ప్రతిభ ఆయన ప్రత్యేకతని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు,రెవిన్యూ సిబ్బంది రోశయ్య సేవల్ని స్మరించుకున్నారు.

## ఆర్టీసీ బస్సులో కార్యకర్తలతో ఖార్గే సమావేశానికి బయలుదేరి న పెబ్బేరు మండల నాయకులు



**పెబ్బేర్: సి కే న్యూస్**పెబ్బేరు మండల కేంద్రంలో పెబ్బేర్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులతో హైదరాబాదులో జరిగే గ్రామ అధ్యక్షుల సమ్మేళన బహిరంగ సభకు %=ుజ% బస్సు లో బయలుదేరారు.పెబ్బేర్ పట్టణంలో జెండా ఊపి బస్సులను ప్రారంభించి పెబ్బేర్ మండలానికి కేటాయించిన ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేస్తూ కార్యకర్తల మధ్యన మండల నాయకులు తన ప్రయాణాన్ని ఎంతో ఉత్సాహంగా
గడిపారు. అడ్డాకుల స్టేజి దగ్గర వనపర్తి శాసనసభ్యులు తుడి మెగా రెడ్డి తో కలిసి
సెల్ఫీలు తీసుకుంటూ వారితో మాట్లాడుతూ తన ప్రయాణాన్ని కొనసాగించారు.

# మున్నేరు లోతట్టు ప్రాంతాల్లో నష్ట నివారణకు ముందస్తు చర్యలు చేపట్టాలి...

- **జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**
- **అన్ని శాఖల యంత్రాంగం సమన్వయంతో కలిసి పని చేయాలి**
- **గత అనుభవాలను దృష్టా మరిన్ని పునరావాస కేంద్రాల ఏర్పాటు**
- **మున్నేరు లోతట్టు ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి అధికారులకు దిశానిర్దేశం చేసిన జిల్లా కలెక్టర్**



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, జూలై -04:**మున్నేరు వరదలలో లోతట్టు ప్రాంతాలలో ఆస్తి, ప్రాణ నష్టం వాటిల్లకుండా ముందస్తు కార్యాచరణ ప్రణాళిక చేపట్టాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.
శుక్రవారం ఖమ్మం నగరంలోని మున్నేరు లోతట్టు ప్రాంతాలను జిల్లా కలెక్టర్, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య తో కలిసి పర్యటించారు. కాల్వ ఒడ్డు మున్నేరు బ్రిడ్జి, బొక్కలగడ్డ, వినాయక నిమజ్జన ఘాట్ ప్రాంతం, ప్రకాష్ నగర్, జలగంనగర్ తదితర ప్రాంతాలను రాబోయే వరద ప్రభావం విపత్తు నిర్వహణపై ఎస్డీఆర్ఫ్ బృందాలు, రెవెన్యూ, ఇరిగేషన్, పంచాయతీ రాజ్, పోలీస్, మునిసిపల్ శాఖల అధికారులతో కలిసి కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రానున్న వర్షాకాలంలో భారీ వర్షాలు, వరదల పట్ల ముందస్తు సన్నద్ధతపై కలెక్టర్ అధికారులకు దిశానిర్దేశం చేశారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, విపత్తుల పట్ల ముందస్తు ఏర్పాట్లతో అధికారులు సన్నద్ధంగా ఉండాలన్నారు. సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి ప్రజలకు కష్టం కలగకుండా జాగ్రత్తలు చేపట్టాలన్నారు. వర్షాలు వచ్చినప్పుడు ముంపు ప్రాంతాలు, ప్రమాదకర నీటి వనరుల పట్ల ముందస్తుగా మ్యాపింగ్ చేసుకొని తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని ఎక్కడ ప్రజలకు ఇబ్బందులు కలుగుతాయో గుర్తించి, వాటిని సరిదిద్దాలన్నారు.
ఆపద మిత్ర క్రింద యువతి, యువకులను గుర్తించి విపత్తు నిర్వహణపై శిక్షణ ఇచ్చినట్లు, జిల్లాలో గ్రామీణ ప్రాంతాల్లో 139, పట్టణ ప్రాంతాల్లో 161 మంది యువతను నియమించినట్లు, ప్రజలకు వారి సేవలు అందించాలని సూచించారు. అధికారులు, ఆపదమిత్ర, ఫిషర్ మెన్, ఈతగాళ్లతో సమన్వయం చేసుకొని చర్యలు తీసుకోవాలని అన్నారు.
గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని ప్రమాదకర మేజర్ రోడ్లను ముందస్తుగా ఆర్టీసీ బస్సులతో బ్లాక్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, పర్యాటకులను ప్రమాదకర ప్రదేశాల్లో ఉండకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు.
విద్యుత్ శాఖ అప్రమత్తంగా ఉండి ముంపు ప్రాంతాల్లో ఉన్న మేజర్ టవర్ లకు ఏమైనా ఇబ్బందులు కలిగే సూచనలు ఉన్నచోట ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు.
జిల్లా కేంద్రంలో 1077 నెంబర్ తో కంట్రోల్ రూమ్ పనిచేస్తుందని తెలిపారు. గత సంవత్సరం వచ్చిన భారీ వరదల నేపథ్యంలో ఖమ్మం జిల్లాలో 3 నెలల పాటు ఎన్.డి.ఆర్.ఎఫ్. బృందాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.
వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు వీలుగా రిహాబిలిటేషన్ సెంటర్ లను ముందుగా గుర్తించాలని, అవసరమైన పక్షంలో ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లను కూడా రిహాబిలిటేషన్ సెంటర్ గా ఏర్పాటు చేయాలని అన్నారు.
వాతావరణ శాఖ నుంచి వరద ముప్పు ఉందని హెచ్చరిక రాగానే జిల్లాలో వరద సమయంలో అవసరమైన బోట్లు, రోప్స్, లైఫ్ జాకెట్, మైక్స్, లైట్లు, జేసిబి , క్లినింగ్ ఎక్విప్మెంట్ మొదలగు సామాగ్రి డివిజన్, గ్రామం వారీగా అందుబాటులో పెట్టాలని అన్నారు.
ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట జిల్లా మత్స్య శాఖ అధికారి శివప్రసాద్, ఖమ్మం ఆర్డీవో నరసింహారావు, సహాయ మున్సిపల్ కమీషనర్ సంపత్ కుమార్, తహసీల్దారు సైదులు, రాంప్రసాద్, ఏదులాపురం మునిసిపల్ కమీషనర్ ఏ. శ్రీనివాస రెడ్డి, ఎంపీడివో కుమార్, ఎన్డిఆర్ఎఫ్ బృందం సభ్యులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వరద విపత్తుల నిర్వహణకు పూర్తిస్థాయి లో సన్నద్ధం....

- **జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**
- **విపత్తుల నష్టాల తగ్గింపుకు మనమంతా కృషి చేయాలి**
- **వరద ఉధృతిని సమర్థవంతంగా అంచనా వేయాలి**
- **భారీ వర్షాలు కురిసే సమయంలో రైతులు పొలాల వైపు వెళ్లకుండా చూడాలి**
- **నీటి వనరుల్లో నీటి నిల్వలను నిరంతరం పర్యవేక్షించాలి**
- **ఎన్.డి.ఎం.ఏ. అధికారులతో కలిసి జిల్లా విపత్తుల నిర్వహణ అథారిటీ సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్**




**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, జూలై -04:**
వరద విపత్తుల నిర్వహణకు పూర్తి స్థాయి లో సన్నద్ధంగా ఉన్నట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.
జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, ఎన్.డి.ఎం.ఏ. జాయింట్ అడ్వైజర్ నావల్ ప్రకాష్, అడ్మినిస్ట్రేషన్ అండర్ సెక్రటరీ అభిషేక్ బిశ్వాస్, డి.ఎం. కన్సల్టెంట్ డాక్టర్ వజీం ఇక్బాల్, తెలంగాణ రాష్ట్ర డిస్టర్ మేనేజ్మెంట్ అథారిటీ కన్సల్టెంట్ గౌతం కృష్ణ తేజ, బి. అనుపమ, టి.జె. సంద్ర, సంబంధిత అధికారులతో కలిసి శుక్రవారం జిల్లా విపత్తుల నిర్వహణ అథారిటీ సమావేశం నిర్వహించారు.
గత సంవత్సరం వచ్చిన భారీ వరదలు, విపత్తుల నిర్వహణ కోసం జిల్లాలో చేసిన ఏర్పాట్లు, ప్రణాళిక తదితర అంశాలను కలెక్టర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. విపత్తుల సమయంలో రెవెన్యూ, నీటి పారుదల, మున్సిపల్, పంచాయతీ రాజ్, వైద్య ఆరోగ్య, పశు సంవర్ధక శాఖలు వారి పరిధిలో చేపట్టిన పనుల గురించి వివరించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ గత ఏడాది 24 గంటల వ్యవధిలో ఖమ్మం నగర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా వరదలు వచ్చాయని, మున్నేరు నదీ పరివాహక ప్రాంతాలు ముంపుకు గురయ్యాయని, తిరుమలాయపాలెం మండలంలో రాకాసితండా, అజ్మీరా తండలో 150 మందిని ఎన్.డి.ఆర్.ఎఫ్. బృందాలు సంరక్షించాల్సి వచ్చిందని అన్నారు.
గత ఏడాది వరదలలో ఆరుగురు చని పోయారని కలెక్టర్ తెలిపారు. ఆస్తి నష్టం జరిగిందని, ప్రభుత్వం ఇంటికి 10 వేల రూపాయల చొప్పున సహాయం అందించిందని, భారీ ఎత్తున పశు సంపద కూడా నష్టం జరిగిందని అన్నారు. దెబ్బతిన్న రోడ్లకు మరమ్మత్తు పనులు చేపట్టామని అన్నారు.
ప్రస్తుత సంవత్సరం వరద విపత్తు నిర్వహణకు మరింత పకడ్బందీగా సన్నద్ధం అయ్యామని, నీటి వనరుల, వర్షాభావ పరిస్థితులను ఎప్పటికప్పుడు అధ్యయనం చేస్తున్నామని, వరద ఉధృతి అంచనాలను సమర్థవంతంగా తెలుసుకుంటూ, విపత్కర పరిస్థితుల్లో ముంపు, లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలను సురక్షిత ప్రాంతాలకు వేగవంతంగా తరలించేందుకు రెవెన్యూ, పోలీస్, ఇతర శాఖల అధికారులు, ఆపద మిత్ర వాలంటీర్లను సన్నద్ధం చేశామని అన్నారు.
విపత్తు సమయంలో రెస్క్యూ ఆపరేషన్ ఆస్కారం లేకుండా ముందుగానే ప్రజలను తరలించేందుకు ప్రణాళిక సిద్ధం చేశామని అన్నారు. వరదల ఉధృతి ఆధారంగా ప్రమాద హెచ్చరికలు జారీ చేస్తూ, ఏ స్థాయిలో నీరు వస్తే ఏ ప్రాంతాల ప్రజలను తరలించాలో ఎస్.ఓ.పి. తయారు చేసుకున్నామని తెలిపారు.
ప్రజల నివాస సమీపంలోనే సురక్షిత ప్రాంతాలను రెస్క్యూ కేంద్రాలుగా ఏర్పాటు చేస్తున్నామని, రిలీఫ్ సెంటర్ లలో ప్రజలకు అవసరమైన అన్ని వసతులు కల్పించేందుకు చర్యలు చేపట్టామని అన్నారు. ఖమ్మం అర్బన్, రూరల్ ప్రాంతాలలో వరద ప్రభావిత ప్రాంతాలను గుర్తించి అక్కడ ప్రజలకు విపత్తు నిర్వహణ పట్ల అవగాహన కల్పించామని అన్నారు.
వరద విపత్తు సమయంలో సహాయం కోసం ప్రజలు నేరుగా సంప్రదించేందుకు కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేశామని అన్నారు. ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 300 పైగా ఆపద మిత్రలకు, స్థానిక కార్పోరేటర్ లు, ప్రజా ప్రతినిధులకు డిజాస్టర్ మేనేజ్మెంట్ పై అవగాహన కల్పించామని అన్నారు.
వరద రాకముందే యుద్ధ ప్రాతిపదికన లోతట్టు ప్రాంతాల ప్రజల తరలింపుకు చర్యలు చేపట్టామని, వరద ప్రభావిత ప్రాంతాలలో ఆపద మిత్రలను ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు. జిల్లాలో నీటి వనరుల్లో 75 శాతం మాత్రమే నిండి ఉండేలా చూస్తున్నామని, ఎక్కడా చెరువు కట్టలు కొట్టుకొని పోకుండా చూస్తున్నామని అన్నారు.
ఖమ్మం జిల్లాలోని వాతావరణ పరిస్థితులను అంచనా వేయడంతో పాటు వరంగల్, మహబూబాబాద్ జిల్లాలో వరద పరిస్థితులు, నీటి వనరుల నీటి నిల్వలు, మున్నేరు నది ప్రవాహం నిరంతరం మానిటరింగ్ చేయడం చాలా ముఖ్యమని అన్నారు. వరదల సమయంలో ప్రజలు సెల్ఫీ కోసం బయటకు రాకుండా అవగాహన కల్పిస్తున్నామని, విపత్తుల సంఘంలో సాధారణంగా కనిపించే పరిస్థితులు అన్ని నిమిషాల కాలంలో భయంకరంగా తయారు అవుతాయని అన్నారు.
వరదల తర్వాత సాధారణ పరిస్థితులను వేగవంతంగా పునరుద్ధరించేందుకు ఏర్పాట్లు చేసుకున్నామని తెలిపారు. ఆకేరు, మున్నేరు నదులలో వాటర్ గేజ్ లను ఏర్పాటు చేసి నిరంతరం మానిటరింగ్ చేయనున్నట్లు తెలిపారు.
సమావేశంలో ఎన్.డి.ఎం.ఏ. జాయింట్ అడ్వైజర్ నావల్ ప్రకాష్ మాట్లాడుతూ నీటి వనరులు, చెరువులు, చెక్ డ్యాంల వద్ద అవసరమైన చోట పూడికతీత పనులు చేపట్టాలని అన్నారు. పిడుగులు పడినప్పుడు రైతులు చెట్ల కింద ఉండి మరణించకుండా వ్యవసాయ విస్తరణ అధికారుల ద్వారా అవగాహన కల్పించాలని అన్నారు.
వరదల సమయంలో పాఠ్య పుస్తకాలు కోల్పోయిన పిల్లలకు తప్పనిసరిగా మళ్ళీ నోట్ బుక్స్, పాఠ్య పుస్తకాలు అందించాలని అన్నారు. వరద బాధితులకు విద్యా సర్టిఫికెట్లతో పాటు రేషన్ కార్డ్, గ్యాస్ కార్డు వంటి ముఖ్యమైన డాక్యుమెంట్లు కూడా అందించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.
విపత్తుల నష్టాల తగ్గింపునకు మనమంతా కృషి చేయాలని అన్నారు. నాలాలు, నదీ ప్రవాహాల మార్గంలో ఏవైనా అక్రమ నిర్మాణాలు ఉన్నాయా, నీటి ప్రవాహానికి ఆటంకం కలిగిస్తున్నాయ అని చెక్ చేసుకోవాలని అన్నారు. విపత్తుల వల్ల ఆర్థికంగా ఎంత నష్టం అవుతుందో అంచనా వేసేందుకు వ్యవస్థ ఏర్పాటు చేసుకోవాలని అన్నారు.
విపత్తుల గురించి ప్రజలకు ముందుగానే సమాచారం అందేలా చూడాలని అన్నారు. జూన్ 16న కేంద్ర హెూం శాఖ మంత్రివర్యులు ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో జిల్లా స్థాయిలో విపత్తుల నిర్వహణ ప్రణాళిక తయారు చేసుకోవాలని సూచించారని అన్నారు. జిల్లాలో అన్ని రకాల ప్రమాదాలకు ఒకే వేదిక నుంచి సమాచారం అందించేలా చూడాలని అన్నారు.
ఖమ్మం మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూ నగరంలో మురికి కాల్వల, నాలాలను పూర్తి స్థాయిలో పూడిక తీత తీశామని అన్నారు. ప్రకాష్ నగర్ చెక్ డాం ఎత్తు తగ్గింపుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.
స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ వరదల సమయంలో అంటువ్యాధులు ప్రభలకుండా పటిష్ట చర్యలు చేపట్టేందుకు అవసరమైన కార్యాచరణ రూపొందించుకున్నామని అన్నారు. వర్షాభావ పరిస్థితులను ఎప్పటి కప్పుడు అధ్యయనం చేస్తూ రైతులను సన్నద్ధం చేస్తున్నామని అన్నారు.
గత ఏడాది వరదల్లో దెబ్బతిన్న 66 విద్యా సంస్థలను పూర్తి స్థాయిలో పునరుద్ధరించామని అన్నారు. చెరువు దగ్గర ఉన్న మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలను తరలించడం జరుగుతుందని అన్నారు. పిల్లలకు మళ్ళీ పుస్తకాలు, ఏక రూప దుస్తులను పంపిణీ చేశామని అన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి ఆధ్వర్యంలో ప్రత్యేక క్యాంపు ఏర్పాటు చేసి కోల్పోయిన సర్టిఫికెట్లను అందించేందుకు చర్యలు చేపట్టామని అన్నారు.

**ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డిజాస్టర్ సర్వైవర్ గైడ్ ను ఆవిష్కరించారు.**

ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, డిఆర్డిఓ సన్యాసయ్య, సిపిఓ ఏ. శ్రీనివాస్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జి. పుల్లయ్య, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ కళావతి బాయి, ఇరిగేషన్ ఎస్.ఈ. ఎం. వెంకటేశ్వర్లు, జిల్లా విద్యా శాఖ అధికారి ఎస్. సత్యనారాయణ, వివిధ శాఖల జిల్లా అధికారులు, జిల్లాలోని తహశీల్దార్లు, ఎంపిడివో లు, ఆపద మిత్రలు, తదితరులు పాల్గొన్నారు.




# ప్రకృతిని పూజించే పండుగ సిత్లా

- ●పశువు సంపద రక్షణకు పూజలు
- ●బిప్రాచీన కాలం నుండి తండాల్లో కొనసాగుతున్న ఆచారాలు
- ●బిదాటుడు పండగగా స్థానికంగా ప్రసిద్ధి.
- ●బిఈ నెల 8వ ఉత్సవాలు చేసేందుకు సిద్ధమైన గిరిజనులు,
- ●బినంగారా బేరి లంబాడి హక్కుల పోరాట సమితి
- ●బిరాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సుశీల భాయ్ పిలుపు



**జులై 4 కామేపల్లి న్యూస్ :** గిరిజనులు పశువు రక్షణ కోసం వర్షాలు వసంతకాలంలో కురిసిన వర్షానికి పంటలు బాగా పండాలని ప్రాచీన కాలం నుండి జరుపుకునే పండగ సిత్లా ఉత్సాహాలు, ఈ మేరకు గోరు బంజారాలు ప్రత్యేక భక్తి శ్రద్ధలతో జరుగుతారు. వర్షాకాల ప్రారంభం కాలంలో పెద్దపుశాల కార్తీ గిరిజన తండాల్లో సిత్లా పండగ సందడి సందడిగా కనిపిస్తాయి. ఉభయ తెలుగు రాష్ట్రాలతో పాటు అన్ని గిరిజన తెగల లోను ఈ పండగ జరుపుకోవడం విశేషం, స్థానికంగా ఏ పండుగను దాటుడు పండగ,సిత్లా భవాని పండుగగా పిలుస్తారు. లాలీలతో పశువుల పోషణకు మారుపూరైన గిరిజనులు పూర్వకాలం నుంచి వందల సంఖ్యలో పశువు సంపదను కలిగి ఉండేవారు, పశువులకు గడ్డి బాగా లభించే ప్రాంతాలను పెంచడాన్ని తండాలుగా ఏర్పాటు చేసుకోండి, గిరిజనులు అక్కడే జీవనం సాగించేవారు. గ్రామాలకు దూరంగా అడవులలో నివసించడంతో వాతావరణం లో మార్పు వచ్చినప్పుడు అల్లా పశువులు రోగాన్న బారిన పడేవి, వర్షాకాలం మొదలు కాగానే తండాలోని పశువులు వందల సంఖ్యలో మరణించేవి, జ్వరం, వీరేశనాలు, కాలు డెక్కలు చెడిపోయాయి, నోరు చెడిపోయి మేత తినకపోవడం, వంటి లక్షణాలతో పశువులు ప్రాణాలు కోల్పోయేవి, ఈ జబ్బులను గిరిజనుల అప్పట్లో లాలీ గాలి గుంట వ్యాధిగా పిలిచేవారు.

### గిరిజన కలలోకి సిత్లా మాత,

పశువు సంపద మరణిస్తూ బాధపడుతున్న తరుణంలో, పూర్వం గిరిజన పెద్ద కలలోకి వచ్చి గిరిజన ఏడుగురు దేవతలలో చిన్నదైన సిత్లా దేవత కనిపించి తనను పూజిస్తే పశు సంపద దక్కుతుందని చెప్పడంతో అప్పటినుంచి గిరిజన తండాల్లో జరుపుకోవాలని ఆనాయితీగా వస్తుంది



### హిందూ దేవతల సప్త మాటలు సిత్లా దేవతలు

పశువు సంపద రక్షణ కోసం గోర్ బంజారా లు ఏడుగురు దేవతలైన,1. మేరా మా, 2. తోల్జ, 3. మంత్రా ల్ ,4. లంకిని(డోలంగట్ భవాని),5. హింగ్లా,6. కేంకాళి, 7. ,సిత్లా మంత్రాలను పూజిస్తారు. వీరితోపాటు రక్షణగా ఉండే లుంకిడియాను సైతం ప్రేమతో పూజిస్తారు. సత్తా మాంత్రికులైన బ్రాహ్మణి ,మహేశ్వరి, కౌమరి, వైష్ణవి, పారాయి, నరసింహ హంద్రెడ్లను చేతుల దేవత పోలి ఉండటం విశేషం,

వర్షాకాల ప్రారంభంలో పునర్వాను పెద్దపుసాలా కార్తిలో ఏదైనా ఒక మంగళవారం సిత్లా మాతను గిరిజనులు కొలుస్తారు, అన్ని పండగల ఇండ్లలో కాకుండా తండాకు దగ్గర్లోని చెరువు ఒడ్డున ఈ పూజ చేస్తారు. పొద దాటి రాళ్లతో తయారుచేసిన 7 ప్రతిమలను ఒకే వరుసల్లో ప్రతిష్టించి, ఏడుగురు గా 100 అడుగుల దూరంలో లుంకిడియా ప్రతి భాను ఏర్పాటు చేస్తారు.

వాంసిం డో కన్నెపిల్లలు విచ్చే నైవేద్యం, పూలు మామిడి ఆకులతో అలంకరిస్తారు. ఒకరోజు ముందే జొన్నలు పప్పు ధాన్యాలు నానపేట్టిన ధాన్యాలతో (గుగ్గిళ్ళు) గా తయారుచేసినా సామాగ్రిని గుగ్గిళ్ళను మన ఇంట్లో వాడుకునే నిత్యం,ఎండుమిర్చి, చింతపండులను, ఉల్లిగడ్డలు, పాయసం, మొదలగునవి, నైవేద్యంగా సమర్పిస్తారు. దీనిని గిరిజనులు దీనిని గిరిజనులు వాంసిం డో ప్రాచీన వైద్యంగా చెబుతారు.వాంసిం డో ను కన్నెపిల్లలు సిత్లా భవాని గా సమర్పించడం ఆనవాయితీగా, యువత మేల తపాలాతొ ను ను త్యాలు చేస్తూ, గొర్రెపోతులను, మేకలను, కోళ్లను, బలిస్తూ, వాటి పేగులను దేవతల ప్రతిమ ల నుంచి లుంకీడియా ప్రతిమ వరకు పరుస్తారు. వాటి మీద నుంచి గిరిజనుల పశువులను దాటిస్తారు, ఆ మధ్యలో ఓ వ్యక్తి గూగ్గిళ్ళను పశువుల పైన చల్లుతారు. ఇలా దీనిని దాటుతూ పండుగగా పరిగణిస్తారు.

### సిత్లా తెలుగు రాష్ట్రాల్లో ఒకేరోజు జరుపుకోవాలని నిర్ణయం.

నగర బేరి లంబాడి హక్కుల పోరాట సమితి, సంఘాలతోపాటు అన్ని సంఘాలు పిలుపునిస్తోంది. రాష్ట్ర కమిటీ జిల్లా కమిటీ మండల కమిటీ గ్రామ శాఖ కమిటీలు నిర్ణయాల మేరకు, నంగా రా బేరి లంబడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు అధినేత సుశీల భాయ్, ఎన్ హెచ్ పి ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ధరావత్ గణేష్ నాయక్, జాతీయ అధ్యక్షుడు మూడవ శ్రీనివాస్ నాయక్, రాష్ట్ర అధ్యక్షుడు అజ్మీర ఫుల్ సింగ్ నాయక్, ఇల్లందు నియోజకవర్గ ఇన్చార్జి టి. స్వాతి బాయ్, ఖమ్మం జిల్లా మహిళా అధ్యక్షురాలు ధరవత్ జ్యోతిబాయ్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సంతోష్ నాయక్, గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్ బంజారా, ఖమ్మం జిల్లా అధ్యక్షుడు టీ రాందాస్ నాయక్ , ఖమ్మం జిల్లా కార్యదర్శి వి. శేఖర్ నాయక్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు కిషన్ నాయక్, పూ నీ బాయ్, పద్మా బాయ్, విజయ భాయ్, మొదలగు నాయకులు, సమావేశంలో అవడం జరిగింది. సిత్లా పూసల ఖర్చులు జరుపుకోవాలని ఆనవాయితీగా వస్తుంది. కనుక ఉమ్మడి తెలుగు రాష్ట్ర లంబాడి గిరిజన సోదరి సోదరులు ఒకే తాటి కి రావాలని అందరూ కలిసి రాష్ట్రవ్యాప్తంగా ఒకే రోజు సిత్లా పండుగను జరుపుకోవాలని, నంగారా బేరి లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర కమిటీ నిర్ణయించింది. ఈ నెల 8వ తేదీనాడు మంగళవారం వస్తుంది. గిరిజన తండావాసులు ప్రతి ఒక్కరూ ఈరోజు జరుపుకోవాలని తెలుపుతున్నాము, ఏక్ త్, ఏ జాత్, సాములో సమ్లావ్, బార్ బాయ్ సేన రామ్ రామ్, నంగారాబెరీ లంబాడి హక్కుల పోరాట సమితి, అందరు కలిసి ఒకే రోజు జరుపుకోవాలని తెలియజేస్తుంది. రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు అధినేత సుశీల భాయ్,







ఫ్రెంచ్ అమ్మాయి మేకప్‌లో అవ్నీత్ కౌర్

# దగ్గుబాటి రానా సంపదలు ఆర్జన విలువ?

రానా దగ్గుబాటి.. టాలీవుడ్ లో రేర్ ట్యాలెం ట్. నటు డు.. నిర్మాత.. స్టూడియో యజమాని.. హోస్ట్.. క్రియేటర్.. పరోపకారి.. ఇలా విభిన్న కోణాల్లో అతడిని చూడొచ్చు. అతడు ఇప్పటికే 15 సంవత్సరాల కెరీర్ ని పూర్తి చేసాడు. ఇన్నేళ్లలో రానా సంపాదన ఎంత ఉంటుంది? అంటే సినిమాలు, బుల్లితెర హోస్టింగ్ సహా పలు వ్యాపార మార్గాల ద్వారా అతడు సుమారు 150 కోట్లు పైగా ఇండివిద్యువల్ గానే సంపాదించాడని ఒక అంచనా. లెజెండరీ తాత దగ్గుబాటి రామానాయుడు సంపాదించినది.. డాడ్, అగ్రనిర్మాత డి.సురేష్ బాబు సంపాదించినది అతడు వృధా చేయలేదు. వారు ఇచ్చిన వందల కోట్ల ఆస్తులకు తన సంపాదనను అదనంగా జోడించాడు. ఇప్పటికి రానా పేరున ఏకంగా 150 కోట్ల విలువ చేసే ఆస్తులు ఉన్నాయిని టాక్ వినిపిస్తోంది. ఒక గొప్ప కుటుంబ బ్యాక్ గ్రౌండ్ నుంచి వచ్చి ఈ స్థాయికి ఎదిగాడు అంటూ ఆసక్తికర చర్చ సాగుతోంది. ఇటీవల సినిమాల పరంగా స్లో అయిన రానా తన బాబాయ్ విక్టరీ వెంకటేష్‌తో కలిసి - రానా నాయుడు సీజన్ 2 - సిరీస్ తో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. ఇకపోతే రానా ఏడాదికి రూ.6-8 కోట్ల మినిమం వార్షికాదాయం ఆర్జిస్తున్నాడనేది ఒక సర్వే. అతడు అంతకంతకు తన ఆదాయ మార్గాల్ని పెంచుకుంటున్నాడు. వ్యాపారాలు, వాణిజ్య ప్రకటనల రూపంలో ఆర్జన పెంచుకుంటున్నాడు. 2010లో - లీడర్ - చిత్రంతో కెరీర్ ప్రారంభించి ఈ పదిహేనేళ్లలో అతడు సాధించిన ఘనత ఇది. సొంత ఇల్లు, లగ్జరీ కార్లు అతడి సొంతం. హైదరాబాద్ జూబ్లీహిల్స్ లో 45 కోట్ల ఖరీదైన సొంత ఇల్లు ఉంది. ఈ ఇంట్లో ఒక సెక్షన్ ని ఇటీవల రెస్టారెంట్ గా కూడా మార్చారని కథనాలొచ్చాయి. ఇక 2.73కోట్ల విలువ చేసే మెర్సిడెస్ బెంజ్ ఎస్-క్లాస్, అలానే 1.32కోట్ల విలువ చేసే బీఎండబ్ల్యూ 7 సిరీస్ కార్ అతడి సొంతం. అతడు వాడే వాచ్ ల ఖరీదు లక్షల్లోనే. హ్యూబ్లోట్ మెక్సికన్ బ్రాండ్ వాచ్ ఖరీదు 8.16లక్షలు.. అలాగే టీఏజీహ్యూర్ గ్రాండ్ ప్రిక్స్ వాచ్ ఖరీదు 3.25లక్షలు.. ఉంటుంది. అలాగే అతడి వద్ద ఖరీదైన వస్తువులు ఇంకెన్నో ఉన్నాయి. రానా తన ఫిలింనగర్ ఇంట్లోనే బాల్యం అంతా గడిపాడు. ఇక ఈ ఇంటిలో ప్రారంభించిన రెస్టారెంట్ డిజైనర్ లుక్ తో ఎంతో శోభాయమానంగా ఉంటుంది. ఆశ్రిత దగ్గుబాటి



యూట్యూబ్ ఛానల్ ఇన్ఫినిటీ ప్లాటర్‌లో షేర్ చేసిన పాత వీడియోలో, రానా తన బాల్యంలోని కొన్ని అందమైన జ్ఞాపకా లను గుర్తుచేసుకుంటూ ఈ ఇంటికి సంబంధిం చిన చాలా వివరాలు అందించిన సంగతి తెలిసిందే. ఇక రానాకు హైదరాబాద్‌తో పాటు, ఈ రెస్టారెంట్‌కు గోవాలో మరొక శాఖ ఉంది.

**తాత నుంచి వారసత్వ సంపద?**

మరోవైపు రానా తండ్రి దగ్గుబాటి సురేష్ బాబు, తాత రామానాయుడు ద్వారా భారీ ఆస్తులు సంక్రమించనున్నాయి. వీటి విలువ వేల కోట్లు అనే టాక్ ఉంది. వీటిలో హైదరాబాద్ రామానాయుడు స్టూడియోస్, నానక్ రామ్ గూడ స్టూడియోస్ (రియల్ వెంచర్లు ఇక్కడ ప్లాన్ చేసారని టాక్ వచ్చింది), అలాగే సొంత థియేటర్లు, భారీగా హైదరాబాద్ ఔటర్ లో స్థలాలు, విశాఖలో ఆస్తులు, పలు రియల్ వెంచర్లలో అపార్ట్ మెంట్లు వగైరా సంపదల గురించి చాలా చర్చ సాగుతోంది.



రాషా తడాని స్టైలిష్ వీకెండ్ లుక్

# సీనియర్ బ్యూటీలు గ్లామర్ తో గుద్దేస్తున్నారు!



ఇండస్ట్రీలో పోటీ సహజం. కొత్త నీరు వచ్చే కొద్ది పాత నీరు పోతుంటుంది. కానీ కొంత పాత నీరు మాత్రం కొత్త నీరుతో పోటీగా ప్రవహిస్తుంది. ఇలాంటి పోటీ ప్రతీ ఇండస్ట్రీలోనూ కనిపిస్తుంది. కానీ ఆ పోటీ అంత ఈజీ కాదు. నవ నాయికల పోటీని సీనియర్ భామలు తట్టుకుని నిలబడాలంటే అంతే ధీటుగా పని చేయాల్సి ఉంటుంది. ఆ విషయంలో కొంత మంది సీనియర్ బ్యూటీలు ఏమాత్రం తక్కువ కాదని నిరూపిస్తున్నారు. ప్రస్తుతం టాలీవుడ్ లో కొత్త భామలదే హవా. ముఖ్యంగా సౌత్ నుంచి వస్తోన్న భామలు స్థిరప డిపోతన్నారు. వాళ్ల పోటీని తట్టుకోవడం కోసం సీనియర్లు కూడా ఏమాత్రం తగ్గలేదు. తమదైన మార్క్ లాజిక్ తో కొడుతున్నారు. ఇందులో నయనతార ముందు వరుసలో ఉంది. నయన్ పాలోయింగ్ గురించి చెప్పాల్సిన పనిలేదు. కోలీవుడ్, టాలీవుడ్ లో అసాధారణమైన ఫాలోయింగ్ ఉంది. కానీ సినిమాలు లైనప్ వచ్చే సరికి వీక్ గానే ఉంది. అందుకు కారణం సెలక్టివ్ గా ఉండటమే. ఈ క్రమంలో కొత్త భామల తాకిడిని మాత్రం గ్లామర్ షోతోనే తట్టుకుంది. ఆన్ స్క్రీన్ అయినా ఆఫ్ ది స్క్రీన్ అయినా నయన్ గ్లామర్ షోకి మతి పోవాల్సిందే.కెరీర్ ఆరంభం నుంచి ఇదే దూకుడుతో ఉంది. ఇప్పటీకి అలాగే కొనసాగుతుంది. అందుకే నయన్ ఇమేజ్ ఎక్కడా చెక్కు చెదరలేదు. సమంత ఈ మధ్య కాలంలో సినిమాలు చేయలేదు. అయినా సమంత అంటే మరుపు రాకుండా చేస్తుంది. సోషల్ మీడియా వేదికగా ఎప్పటికప్పుడు హాట్ ఫోటోలతో దర్శన మిస్తుంది. జిమ్, యోగా ఫిట్ నెస్ పేరుతో వదులుతోన్న వీడియోలతోనే అటెన్షన్ డ్రా చేస్తుంది. ఈ విషయంలో కీర్తి సురేష్ కూడా అప్ డేట్ అయింది. గ్లామర్ పాత్రలకు దూరంగా ఉండే కీర్తి కూడా ఆఫ్ ది స్క్రీన్ లో గ్లామర్ ఎలివేషన్లతో అరదగొడు తుంది.అలాగని శ్రుతిమించిన హాట్ షోలు చేయలేదు. ఆ విషయంలో బ్యాలెన్స్ గా ఉంటూ నే యువత అటెన్షన్ డ్రా చేస్తోంది. మిల్కీబ్యూటీ తమన్నా గురించైతే చెప్పాల్సిన పనిలేదు. తమన్నా గ్లామర్ తో నే ఇప్పటికీ అవకాశాలు అందుకుంటుంది. అది నటైనా? నర్తకి అయినా? తమన్నా ఎలివేషన్ ఉంటే చాలు. అంతకు మించి మరే అవసరం లేదంటూ మేకర్స్. ఇలా నలుగురు భామలు జూనియర్ భామల నుంచి పోటీని ఎదుర్కొని అవకాశాలు అందుకుంటున్నారు.